ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 12 జూలై 2025
గరిష్ఠం 36.0
కనిష్ఠం 23.2

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	546.00 (201.0530)	1,48,864	29,190
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.63 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	152.984	8,260	5,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



నెలాఖరులోగా.. స్థానిక రిజర్వేషన్లు!

- తొలుత పరిషత్‌లకు, ఆపై పంచాయతీలకు కేటాయింపు
- ఆగస్టులో ఎన్నికలుంటాయనే అంచనా
- రిజర్వేషన్లు తేలితే రంగంలోకి దూకేందుకు సిద్ధమవుతున్న నాయకులు

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిపై ఉన్న సీలింగ్ తొలగించేందుకు ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం కానుంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

రిజర్వేషన్లపై స్పష్టత రాకపోవడంతో ఏడాదిన్నరగా గ్రామపంచాయతీలు, ఏడాది కాలంగా జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాజాగా బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావడంతో ఇక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈనెలాఖరులోగా పరిషత్‌లకు, పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారైతే ఆగస్టులో తొలుత పరిషత్ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామపంచాయతీల ఎన్నికలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు

బీసీలకు 42శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతంతో పాటు అన్ని కేటగిరీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం అమలుచేయనుంది. ఆర్డినెన్స్ విడుదలైన వెంటనే పంచాయతీరాజ్ కమిషనర్ ద్వారా రిజర్వేషన్ల కోటా, కేటాయింపులకు ఉత్తర్వులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే కలెక్టర్లు, ఆర్డీవోల నేతృత్వంలో రిజర్వేషన్లు ఖరారు చేసి ఆ తరువాత ప్రకటిస్తారు. జిల్లా పరిషత్ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ పదవులకు జిల్లా యూనిట్‌గా, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవులకు మండలం యూనిట్‌గా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు...

- మిగతా 7వ పేజీలో...



మధ్యాహ్న భోజనంలో.. నాణ్యత మిథ్య

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ఉద్దేశించిన మధ్యాహ్నభోజన పథకం లక్ష్యం గాడితప్పింది. నాలుగు నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో సక్రమంగా భోజనం వడ్డించలేకపోతున్నామని నిర్వాహకులు చెబుతుండగా, మెనూ సక్రమంగా అమలు చేయకుండా వండివారుస్తున్నారనే అంశం 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో వెల్లడైంది.

- (ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)

- పలు పాఠశాలల్లో లోపించిన మెనూ
- ధరలు పెరగడంతో కోడిగుడ్లలో కోత
- తక్కువ ధరకు వచ్చే కూరగాయలతోనే వంటలు

మధ్యాహ్నభోజన పథకం అమలుపై ఉమ్మడి జిల్లాలో పలుస్కూళ్లను 'ఆంధ్రజ్యోతి' బృందం పరిశీలించింది. కొన్ని పాఠశాలల్లో మిక్స్‌డ్ కర్రీ అంటే నాలుగైదు రకాల కూరగాయల స్థానం లో తక్కువ ధర ఉన్న కూరగాయల రకాలను రెండింటి ని ఎక్కువగా వేసి మిగిలి న ఒకటి, రెండు రకాలు వాడుతున్నారు. పప్పుచారులో పప్పుదినుసుల కంటే నీరే ఎక్కువగా ఉంటోంది. ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్‌స్టవ్ వాడకుండా కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి జడ్పీ హైస్కూల్‌లో మెనూ అమలు కావడం లేదు. నిర్వాహకు లు సమ్మెలో ఉండటంతో కూరగాయలు తేనందున మెనూ ప్రకారం వండలేదని ఉపాధ్యాయు లు తెలిపారు. మెనూ ప్రకారం గురువారం చేసే వెజిటెబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజ్ కూర వండాల్సి ఉండగా, దోసకాయ పప్పుకూర, చింత పండు వేసిన చారు వడ్డించారు. వంటకు కృష్ణా జలాలు వినియోగించాల్సి ఉండగా, కనెక్షన్ ఉన్నప్పటికీ నీళ్లు రావడంలేదు. దీంతో ఫిల్టర్ నీటిని వినియోగిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రభుత్వం సరుకులు సరఫరా చేసే మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలకూ సరఫరా చేస్తే మధ్యాహ్నభోజన...

- మిగతా 7వ పేజీలో...

పునరావాసం కల్పించేంత వరకు పనులను అడ్డుకుంటాం



పనులను అడ్డుకుంటున్న నిర్వాసితులు

చర్లగూడెం నిర్వాసితుల హెచ్చరిక

మర్రిగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చర్లగూడెం రిజర్వాయర్‌తో భూములు, ఇళ్లు కోల్పోయిన తమకు పునరావాసం కల్పన, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించేంతవరకు పనులను అడ్డుకుంటామని గ్రామస్థులు హెచ్చరించారు. శుక్రవారం పనులను అడ్డుకుని క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూనిర్వాసిత కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న చర్లగూడెం రిజర్వాయర్‌తో ఇళ్లు, భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇప్పటివరకు అధికారులు పునరావాసంగానీ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ గానీ అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కల్పించేందుకు గత నెల చింతపల్లి మండలం వరకాల పంచాయతీ సర్వే నెంబరు 173లో ప్రభుత్వ భూమిని చండూరు ఆర్డీవో శ్రీదేవి పరిశీలించినా నేటికీ అతీగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదలశాఖ అధికారులు 345 మందిని పునరావాసానికి అర్హులుగా గుర్తించారని, నేటికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. సమస్యలను పరిష్కరించేంతవరకు పనులను, వాహనాలను అడ్డుకుంటామని, అధికారులు సమాధానం చెప్పేంతవరకు క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నాను విరమించేది లేదని స్పష్టంచేశారు. ధర్నా మధ్యాహ్నం 12.30 నుంచి 3.30గంటల వరకు సాగింది. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ ఈఈ రాములునాయక్, డీఈ కాశీం అక్కడికి చేరుకొని వారం రోజుల్లో పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నిర్వాసితులు ధర్నాను విరమించారు.



నల్లగొండ డిపోలో సిద్ధమైన చార్జింగ్ పాయింట్

ఎలక్ట్రికల్ బస్సులు లేట్.. లేట్..

- నేడు లాంఛనంగా 10 బస్సులు ప్రారంభం
- మరో వారంలో 40 బస్సులను నడపనున్న ఆర్టీసీ
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో స్పందించిన ఆర్టీసీ, విద్యుత్‌శాఖ అధికారులు

జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ పనులతో పాటు చార్జింగ్ పాయింట్‌ల ఏర్పాటు ఆలస్యం కావడంతో జిల్లాకు వచ్చిన ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపై పరుగులు పెట్టకుండా నార్కట్‌పల్లి డిపో ఆవరణకే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో 'ఎలక్ట్రికల్ బస్సుల పరుగులు ఎన్నడో?' శీర్షికన ఈ నెల 7న 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీంతో ఆర్టీసీతోపాటు విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్ పనులతో పాటు చార్జింగ్ పాయింట్‌లకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే పనులను ఎట్టకేలకు పూర్తి చేశారు. దీంతో ఎలక్ట్రికల్ బస్సులు రోడ్డు ఎక్కనున్నాయి.

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ శనివారం ఉదయం 11గంటలకు నల్లగొండలో ఎలక్ట్రికల్ బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలిరోజు 10 ఎలక్ట్రికల్ డీలక్స్ బస్సులు నడపనున్నారు. ఈ బస్సులను నల్లగొండ-హైదరాబాద్ మధ్య నడిపించనున్నారు. మరో వారం రోజుల్లో 40 ఎలక్ట్రికల్ బస్సులు నడిపించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో మరో 35 ఎలక్ట్రికల్ బస్సులు జిల్లాలో నడపనున్నారు. నల్లగొండ డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల చార్జింగ్ కోసం 18 పాయింట్లు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రికల్ బస్సులను మంత్రులు ప్రారంభించనుండటంతో నార్కట్‌పల్లి డిపోలో ఉన్న 10 బస్సులను నల్లగొండ డిపోకు చేర్చారు. ఇప్పటికే సూర్యాపేట డిపో పరిధిలో 49 బస్సులు నడుస్తున్నారు.

నల్లగొండలో మాత్రం ఆరు నెలలుగా విద్యుత్ శాఖ అధికారులు 33/11కేవీ లైన్‌ను పూర్తి చేయడంలో తాత్సరం చేయడంతో ఎలక్ట్రికల్ బస్సులు నడపడంలో జాప్యం జరిగింది. ఎలక్ట్రికల్ పనులు పూర్తవనుండటంతో ఎట్టకేలకు బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం కె.జానిరెడ్డి మాట్లాడుతూ, ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కృషి చేస్తోందన్నారు. ప్రయాణికులకు సేవే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా సంస్థ ముందుకు సాగుతోందన్నారు.

యాదాద్రికి నల్లగొండ జిల్లా నుంచి..

నల్లగొండ జిల్లా ఆర్టీసీ రీజియన్ పరిధిలో యాదగిరి డిపో మాత్రమే ఉంది. అయితే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో మాత్రమే ఎలక్ట్రికల్ బస్సుల కోసం చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. యాదాద్రి జిల్లా హైదరాబాద్‌కు దగ్గర ప్రాంతమైనందున యాదగిరిగుట్ట డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల కోసం ప్రత్యేకంగా చార్జింగ్ పాయింట్‌ను పెట్టే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదు. అయితే యాదాద్రి జిల్లాకు నల్లగొండ

- మిగతా 8వ పేజీలో...

నవాబ్ జంగ్ బహదూర్ సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు

నల్లగొండ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల రంగానికి విశేషమైన సేవలందించిన గొప్ప ఇంజనీర్ నవాబ్ జంగ్ బహదూర్ చిరస్మరణీయుడని మిషన్ భగీరథ ఎస్ఈ వి.నాగేశ్వర్‌రావు అన్నారు. ఇంజనీర్స్‌డేను పురస్కరించుకొని శుక్రవారం పానగల్లులోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో నవాబ్ అలీ నవాబ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవాబ్ జంగ్ బహదూర్ తన దార్శనికతతో భవిష్యత్ సాగు, తాగునీటి అవసరాలకు భారీ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, నిజాంసాగర్, దిండి, కోయల్‌సాగర్, కడెం, పోచంపాడు, లోయర్ మానేరు ప్రాజెక్టులను నిర్మించడమేగాక, ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల, అఫ్జల్‌గంజ్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, ఉస్మానియా ఆస్పత్రులు ఆయన ఆధ్వర్యంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఏటా జూలై 11న తెలంగాణ ఇంజనీర్స్‌డేగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సంపత్‌కుమార్, ఈఈలు బి.యాదయ్య, శాంతకుమారి, టీజీవో సంఘం గౌరవాధ్యక్షుడు ఎండీ.ముజీబుద్దీన్, సిహెచ్.నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా

దేవరకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 15న నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. శ్రీశైలం సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. సమావేశంలో నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, బొమ్ము అచ్చయ్య, జయరాములు, నూనె రామస్వామి, పాండురంగారెడ్డి, వెంకట్రాములు, మోయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం



మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పిస్తున్న విజయకృష్ణ

ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోర్డినేటర్ ఎ.విజయకృష్ణ

చిట్యాలరూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యమని ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోర్డినేటర్ ఎ.విజయకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం మహిళా సంఘాల సమావేశం జరిగింది. ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో చదవడం, రాయడం నేర్చుకోవాలని వయోజన విద్య గురించి విజయకృష్ణ అవగాహన కల్పించారు. అక్షరాస్యతతో అభివృద్ధి సాధ్యమని, మహిళలు అక్షరాస్యత సాధిస్తే అన్నింటా విజయాన్ని సాధిస్తారని అన్నారు. మహిళలతో పాటు పురుషులు కూడా చదువు నేర్చుకుంటే గౌరవం పెరుగుతుందన్నారు. దూరవిద్య ద్వారా పది, ఇంటర్ పూర్తి చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ సొసైటీ కన్సల్టెంట్ ఎస్ఎం.బాషా, డిప్యూటీ డైరెక్టర్ (అడల్ట్ ఎడ్యుకేషన్) మమత, పద్మ, సుజాత, సత్యనారాయణ, అనురాధ, మమత, పాల్గొన్నారు.

జనవరి 26 నాటికి వైటీపీఎస్‌లో విద్యుదుత్పత్తి

ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్



ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో వివరాలను అడిగి తెలుసుకుంటున్న ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్

మిర్యాలగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్(వైటీపీఎస్)లో 5వ యూనిట్‌ను 2026, జనవరి 26వ తేదీ నాటికి పూర్తిచేసి విద్యుదుత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం దామరచర్ల మండలం వీర్లపాలెంలోని వైటీపీఎస్‌ను రాష్ట్ర జెన్కో సీఎండీ ఎస్.హరీష్‌తో కలిసి సందర్శించారు. పవర్‌ప్లాంట్ విద్యుదుత్పత్తి యూనిట్‌ను పవర్‌స్టేషన్‌కు బొగ్గు సరఫరాచేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డు తదితర యూనిట్లను పరిశీలించారు. అంతకుముందు మొక్క నాటి నీళ్లు పెట్టారు. అనంతరం వైటీపీ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, బీహెచ్ఈఎల్, జెన్కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ యాసంగి పంటకాలంతో పాటు వేసవి ప్రారంభమవుతున్నందున అధికారులు దృష్టి కేంద్రీకరించి 2026 జనవరిలోనే పనులు పూర్తి చేసి విద్యుదుత్పత్తికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. టౌన్‌షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. జెన్కో సీఎండీ హరీష్ మాట్లాడుతూ వైటీపీఎస్‌కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ఆర్ అండ్‌బీశాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారి భూసేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. బీహెచ్ఈఎల్ డైరెక్టర్ తీజేందర్‌గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, వైటీపీఎస్ కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ సురేష్, బీహెచ్ఈఎల్ ఈడీ వినోద్, జాకబ్ సమావేశానికి హాజరయ్యారు.

నిర్వహణ వ్యయం తగ్గించాలి

(ఆంధ్రజ్యోతి, నాగార్జునసాగర్): విద్యుదుత్పత్తి నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునేందుకు ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ సూచించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొదటి టర్బైన్ మరమ్మతు పనులను, మిగిలిన ఏడు టర్బైన్లు పరిశీలించారు. అనంతరం ప్రధాన జలవిద్యుత్ కేంద్రం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుదుత్పత్తి కేంద్రంలో ఎలాంటి నిర్వహణ లోపాలు లేకుండా చూడాలన్నారు. విద్యుదుత్పత్తి కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జెన్కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీష్, జెన్కో సీఈ మంగేష్‌కుమార్, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, హైడల్ డైరెక్టర్ బాలరాజు, పాల్గొన్నారు.

• ఎల్లమ్మకు కుంకుమాభిషేకం



కనగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశీపురం శ్రీరేణుకా ఎల్లమ్మకు అర్చకులు శుక్రవారం కుంకుమ అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం విశేషంగా అలంకరించి హారతి నివేదించారు. కాగా, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. భక్తులు అమ్మవారికి చీరసారె, ఒడి బియ్యం బోనం నైవేద్యాలను సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.నాగేశ్వరరావు

నల్లగొండరూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.అంజి డిమాండ్ చేశారు. నల్లగొండలో శుక్రవారం నిర్వహించిన జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా బొడ్డుపల్లి కళాచారి, ప్రధాన కార్యదర్శిగా కుందారపు రాకేష్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

మునుగోడు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులను కోటి మందిని కోటీశ్వరులుగా చేయలని సంకల్పించిందని డీఆర్డీవో వై.శేఖర్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలో భాగంగా శుక్రవారం మండల లోని పలివెల గ్రామంలో కళాజాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వివిధ బ్యాంకులకు ద్వారా తీసుకున్న మొత్తం కూడా వీఎల్ఆర్ వడ్డీ లేని రుణం ఇస్తుందన్నారు. అదే విధంగా ఈ రుణం తీసుకుని సభ్యులు కొన్ని నెలలు వాయిదాలు చెల్లించాక మృతిచెందితే బీమా రూ.2లక్షల వరకు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వేముల పుష్ప కళజాత బృందం ఆటాపాట ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం డి.మైసేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు పంతంగి రాధ, సీసీలు యస్.శ్రీనివాస్, పి.అంజయ్య, టి.శంకరయ్య, యస్.మల్లేశ్వరి, కళజాత వేముల పుష్ప, వరికుప్పల పావణి, చోల్లేటి సుజాన వీవోఏలు భాగ్యలక్ష్మి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌స్పాట్స్‌పై నివేదిక ఇవ్వండి



సాగర్‌లోని డౌన్ పార్క్ వద్ద ప్రమాదాలు జరిగే మలుపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఇతర అధికారులు

నాగార్జునసాగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) అన్నిశాఖల సమన్వయంతో రహదారులపై ప్రమాదాల చోటుచేసుకునే బ్లాక్‌స్పాట్స్‌పై నివేదిక అందజేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నాగార్జునసాగర్‌కు వచ్చే జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే దయ్యాలగండి, డౌన్ పార్కు, కంకర మిల్లుల ప్రాంతాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజల విలువైన ప్రాణాలను కాపాడటానికి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, అటవీ, ఆర్‌అండ్‌బీ, రవాణా, విద్యుత్, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. దయ్యాలగండి, డౌన్ పార్క్, బొందలగడ్డల వద్ద ప్రమాదాలు జరగడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాగర్‌కు వరద వస్తున్నందున పర్యాటకులు వచ్చే అవకాశం ఉండటంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారికి దగ్గరగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు వేయాలని, అలాగే పక్కనే పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మెటల్ బీమ్‌లు, వేగనియంత్రణ సూచికలు, రేడియం స్టిక్కర్స్, బ్లింకింగ్ లైన్స్ వంటి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు వేయాలన్నారు. ఈ కమిటీల ద్వారా ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సాగర్ సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ ముత్తయ్య, నేషనల్ హైవే అథారిటీ డీఈ మురళీకృష్ణ, ఎన్‌హెచ్(565) కాంట్రాక్టర్ వెంకటేశ్వర్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ గీత, ఏఈ శేఖర్, డీఎఫ్‌వో రాఘవరావు, ఎక్సైజ్ ఎస్ఐ కల్పన, ఎంవీఐ సతీష్, డీటీఆర్పీ సీఐ అంజయ్య పాల్గొన్నారు.

పొగాకు వద్దని నువ్వే చెప్పాలిరా



ఆదర్శం

ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆగిపోయే సందర్భంలో ఆదుకున్న స్నేహితుడు పొగాకు అలవాట్లతో మృత్యువాత పడటం మాచన రఘునందన్‌ను కలిచివేసింది. పొగాకు అలవాటు మానుకోవాలని చెప్పినా వినని తన స్నేహితుడు చనిపోయే ముందు 'నాలాగా ఎవరూ ఇలా కావొద్దురా పొగాకు వద్దని నువ్వు చెప్పాలిరా' అన్న మాటలు అతడిని కదిలించాయి. ఏ పనిచేస్తున్నా, చివరి ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నా స్నేహితుడికి ఇచ్చిన మాటను దాటలేదు. ఆ క్రమంలో 22 ఏళ్లుగా చేస్తున్న కృషికి అత్యంత గౌరవం లభించింది. ఈ నెల 15న రాష్ట్రపతి భవన్‌కు రావాలని ఆహ్వానం అందింది. పంజాబ్ రాష్ట్రం 2025 హీరో ఆఫ్ టుబాకో కంట్రోల్ అవార్డును ప్రకటించింది.

- పొగాకు నియంత్రణకు కృషి చేస్తున్న మాచన రఘునందన్
- 22 ఏళ్ల కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి భవనకు ఆహ్వానం
- టుబాకో కంట్రోల్ హీరోగా ఎంపిక

(ఆంధ్రజ్యోతి-నల్లగొండ / నల్లగొండ టౌన్)

ప్రతి ఒక్కరికి వృత్తితో పాటు ప్రవృత్తి ఉంటుంది, అయితే అది సమాజానికి ఉపయోగపడేదిగా ఉండాలి. అలాంటి ప్రవృత్తిని వెతుక్కున్నారు నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మాచన రఘునందన్. సగటు మనిషిని వ్యసనపరుడిగా మారుస్తున్న పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా ఆయన 22 ఏళ్ల కిందటే నడుంబిగించారు. పొగాకు ఉత్పత్తుల బారిన పడుతూ ప్రాణాంతకమైన వ్యాధులను కొని తెచ్చుకోవద్దని చెప్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్నారు.

తండ్రి బాటలోనే...

మాచన రఘునందన్ స్వస్థలం మేడ్చల్ జిల్లా కేశవరం. తండ్రి అభిమన్యు ఆంగ్లభాషా పండితుడు. రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకున్నారు. తండ్రికి తగ్గ కుమారుడు అనిపించుకునేలా రఘునందన్ కూడా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు.

మార్పు తెచ్చిన మాటలు

రఘునందన్ 27వ ఏటనే పొగాకు నియంత్రణ ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఇంటర్ పూర్తి చేసేందుకు సహకరించిన తన ప్రాణస్నేహితుడు పొగాకు అలవాట్లతో అనారోగ్యానికి గురై మృతి చెందాడు. అతడి చివరి సమయంలో చెప్పిన మాటలు ఆయన్ను ఉద్యమ బాట పట్టించాయి. పొగాకు వ్యతిరేకంగా పోరాడాలని స్నేహితుడి చెప్పిన మాటలు ఆయన్ను కదిలించాయి.

విధులు, సామాజిక బాధ్యతలు

రఘునందన్‌కు 2010లో ప్రభుత్వఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్నారు. నిత్యందాడులు, తనిఖీలు నిర్వహించే అధికారులు ఎందరో ఉన్నా రఘునందన్ అలా కాదు. ఉద్యోగాన్ని తన విధిగానో, ఓ అధికారిగా తాను నిర్వర్తించాల్సిన బాధ్యతగానో మాత్రమే భావించలేదు. అందులో మానవతా దృక్పథాన్ని వెతుక్కుంటూ సాగుతున్నారు. అలా పొగా విమోచనానికి పనిచేస్తూ పలువురిలో మార్పునకు కారణమవుతున్నారు.

ఈ మాటలే కదిలించాయి

సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తూ...

పొగాకు నియంత్రణపై రఘునందన్ సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా ఎక్స్(ట్విట్టర్) ద్వారా ఆయన చేస్తున్న పోస్టులు అంతర్జాతీయంగా సమాజాలకు చేరుతూ ఆలోచింపజేస్తున్నాయి. జర్మనీ దేశస్థులను ఆకట్టుకోగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఆయన్ను ఆహ్వానించింది.

రాష్ట్రపతి భవన్ ఆహ్వానం

మాచన రఘునందన్ జనహితం కోసం, సామాజిక బాధ్యతగా చేస్తున్న సేవకు గొప్ప గౌరవం లభించింది. రాష్ట్రపతి భవన్ నుంచి ఆయనకు ఈ నెల 15న రావాలని ఆహ్వానం అందింది. అదేవిధంగా 22 ఏళ్లుగా పొగాకు నియంత్రణంపై పోరాటానికి పంజాబ్ రాష్ట్ర ప్రజారోగ్య అధ్యయన సంస్థ(సైఫర్) రఘునందన్‌ను హీరో-2025 అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డును ఆగస్టు 8న ఆయన అందుకోనున్నారు.

దేశం తరపున పాల్గొనడం ఆనందం

పంజాబ్ రాష్ట్రం చండీఘడ్‌లో నిర్వహించిన పొగాకు నియంత్రణ అంతర్జాతీయ సదస్సులో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ గౌరవ ప్రతినిధిగా పాల్గొనడం ఆనందాన్ని ఇచ్చిందంటారు రఘునందన్. రెండు దశాబ్దాల పోరాటానికి ఫలాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయని, అమెరికాకు చెందిన హెల్త్ మ్యాగజైన్ తన సక్సెస్‌ను గుర్తిస్తూ వావ్ వెల్డన్ అని కొనియాడిందన్నారు.

భువనగిరిలో చైన్‌స్నాచింగ్



బాధితురాలు శారద

భువనగిరి టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం చైన్‌స్నాచింగ్ జరిగింది. బాధితురాలు, పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పోచమ్మవాడకు చెందిన పోతంశెట్టి శారద(68) శుక్రవారం ఒంటరిగా అక్కడే ఉన్న బస్తీ దవాఖానాకు వెళ్లి ఇంటికి వస్తోంది. అయితే అప్పటికే అనుసరిస్తూ వస్తున్న గుర్తుతెలియని ఆమె మెడలోని రూ.4 లక్షల విలువైన నాలుగు తులాల రెండు వరసల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. ఈ క్రమంలో ఆమె రోడ్డుపై వెల్లకిలా పడటంతో తలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అప్రమత్తమై వెతికినా నిందితుడి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు సమాచారమిచ్చి ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు సాగుతుందని, ఒంటరిగా రహదారుల పైకి వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు ధరించరాదని పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎం రమేష్‌కుమార్ సూచించారు.

తండ్రి ఇబ్బంది పెడుతున్నాడంటూ కుమారుడు దీక్ష



దీక్ష చేస్తున్న కోడి రాములు కుటుంబసభ్యులు

మునుగోడు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడిగా 28 ఏళ్లుగా నివాసముంటున్న ఇంటిని ఖాళీ చేయాలని పోలీసులతో ఒత్తిడి పెట్టించి తండ్రి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపిస్తూ కుమారుడు దీక్ష చేపట్టారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో శుక్రవారం జరిగింది. పంచాయతీకార్యాలయం ఎదుట బాధిత కుమారుడి కుటుంబం ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు దీక్ష చేపట్టింది. బాధితుడు కోడి రాములు తెలిపిన వివరాల ప్రకారం తాము నివాసముంటున్న ఇంటిని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తండ్రి చంద్రయ్య కుమార్తెకు గిఫ్ట్ డీడ్ చేశారని ఆరోపించారు.అధికారుల నుంచి అనుమతిపత్రాలు తెచ్చి నివాసం ఉన్న ఇంటిని ఖాళీ చేయాలని తన తండ్రి వేధిస్తున్నాడని ఆరోపించారు. మా వేదనను గుర్తించి న్యాయం చేయాలని ఆయన అధికారులను వేడుకున్నారు.

పశువులు తరలిస్తున్న ఇరువురు అరెస్ట్

కోదాడ రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి):సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద అక్రమంగా పశువులు తరలిస్తున్న ఇరువురిని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హనుమాన్ జంక్షన్ నుంచి డీసీఎంలో 15 ఆవు దూడలను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించగా,వాహనాన్ని నిలిపి పారిపోతున్న ఇరువురిని పట్టుకుని విచారించినట్లు తెలిపారు. దూడలను కబేళాలకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారని, స్వాధీనం చేసుకున్న ఆవుదూడలను గోశాలకు తరలించి ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

రైతుల ఆత్మహత్యాయత్నంతో దిగొచ్చిన అధికారులు

వాల్టా చట్టానికి విరుద్ధంగా వేసిన బోరు సీజ్



అనాజిపురంలో రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన బోరు

మోత్కూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో వాల్టా చట్టానికి విరుద్ధంగా వేసిన బోరును ఎట్టకేలకు శుక్రవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా, అనుమతి లేకుండా వేసిన బోరును సీజ్ చేయాలని అనాజిపురం గ్రామానికి చెందిన రైతులు తండ్రీకుమారులు కుమ్మరికుంట్ల శేఖర్‌రెడ్డి, అనేష్‌రెడ్డి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, సుమారు మూడు మాసాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ఎంతకూ పట్టించుకోకపోవడంతో విసిగి వేసారిన వారు గురువారం(ఈ నెల 10న) పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ సంఘటనతో బండ మల్లయ్య చట్టవిరుద్ధంగా వేసిన బోరును సీజ్ చేయమని తహసీల్దార్ జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఆర్ఐ శ్రీనివాస్ శుక్రవారం ఘటనా స్థలానికి వెళ్లి బోరును, డబ్బాను సీజ్ చేశారు.

వింజమూర్‌లో జూదరుల అరెస్ట్

చింతపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.వింజమూర్ గ్రామ శివారులో ఐదుగురు పేకాడుతున్న విషయం తెలుసుకుని దాడి చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి నాలుగు మోటర్‌సైకిల్స్, నాలుగు ఫోన్లు, రూ.12,200 నగదును స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఒంటరి మహిళలే లక్ష్యంగా చోరీలు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శరత్ చంద్రపవార్

నల్లగొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా బంగారు పుస్తెలతాడులను ఎత్తుకెళ్తున్న అన్నదమ్ములను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టుచేశారు. నిందితుల నుంచి రూ.19లక్షల విలువైన 8 బంగారు పుస్తెల తాడులు, రెండు సెల్‌ఫోన్లు దొంగతనం చేయడానికి ఉపయోగించిన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామానికి చెందిన రావిరాల పవన్ ఎత్తిపోతల పథకం టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడని ప్రస్తుతం నిందితుడు మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలో నివాసం ఉంటున్నాడన్నారు. అదే గ్రామానికి చెందిన మరో నిందితుడు రావిరాల రాజు డ్రైవర్‌గా పనిచేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడన్నారు. ఈ నెల 4న చండూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మారగోని బుచ్చమ్మ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన చెలక దగ్గర నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా బాధితురాలి దగ్గరికి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చారన్నారు. బైక్‌పై వెనక కూర్చున వ్యక్తి బైక్ దిగి బాధితురాలితో ఇడికూడకు దారి ఎటూ అని మాటల్లో పెట్టి ఆమె మెడలో మూడు తులాల పుస్తెలతాడును లాక్కొని వెళ్లారన్నారు. ఈ విషయంలో చండూరు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదుచేయగా కేసునమోదు చేయడం జరిగిందన్నారు. దీంతో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా కేసును చేధించడం జరిగిందన్నారు.

వ్యసనాలకు బానిసలై...

చైన్ స్నాచింగ్ కేసులో దర్యాప్తులో భాగంగా ఈ నెల 11వ తేదీన ఉదయం 7.30గంటల సమయంలో తాస్కానిగూడెం శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు ఇద్దరూ అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని విచారించామన్నారు. నేరస్తులు వ్యసనాలకు బానిసలు కావడంతో పాటు కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో చైన్‌స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ క్రమంలోనే గొల్లగూడెంతో పాటు అంతకుముందు దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ సమీపంలో, పెన్‌పహాడ్ మండలం అనాజిపురం, లింగాల దోసపహాడ్ గ్రామాల సమీపంతో పాటు వేములపల్లి మండలం బీరెల్లి గ్రామం సమీపంలో, నకిరేకల్ మండలం చందుపట్ల, మర్రూర్‌లలో రావిరాల పవన్, రావిరాల రాజు ఒక్కోసారి ఒక్కొక్క బైక్ మారుస్తూ మొత్తం 4 మోటార్ సైకిళ్లను ఉపయోగించి దొంగతనాలు చేశారన్నారు. ఒంటరిగా వెళ్లే మహిళలనే లక్ష్యంగా చేస్తూ వారితో మాటలు కల్పి వారి మెడలో ఉన్న బంగారుపుస్తెలతాడులను లాక్కొని పారిపోయేవారన్నారు. కేసును త్వరగా చేధించిన డీఎస్పీ కే శివరాంరెడ్డి, చండూరు సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ ఎన్.వెంకన్న, కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి, సిబ్బంది ఉపేంద్రచారి, శ్రీకాంత్, కార్తీక్, హరుణ్, నగేష్, అనిల్, ఖలీల్, రమేష్, నరేందర్‌లను ఎస్పీ అభినందించారు.

దైవదర్శనానికి వెళ్లి దొంగలచేతిలో హతమై..

- అరుణాచలంలో హత్యకు గురైన మోత్కూరు యువకుడు



విద్యాసాగర్(ఫైల్‌ఫొటో)

మోత్కూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అరుణాచలంలో దైవ దర్శనానికి వెళ్లి అక్కడ దొంగల చేతిలో హతమైన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ఇందిరానగర్ వాసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చిప్పలపల్లి రవీంద్(రవి) ఎస్‌పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌గా అసెంబ్లీ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడి కుమారుడు చిప్పలపల్లి విద్యాసాగర్(28) మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తూ కంపెనీ క్వార్టర్స్‌లో ఉంటున్నాడు. విద్యాసాగర్ గతంలో రెండు సార్లు స్నేహితులతో కలసి అరుణాచలం వెళ్లి వచ్చాడు. ఈ సారి కూడా వెళ్దామంటే స్నేహితులు రామని చెప్పడంతో అతడు ఒక్కడే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 4న మోత్కూరు వచ్చి తాతను చూసి వెళ్లాడు. ఈ నెల 6న బయలుదేరి వెళ్లి 7న అరుణాచలం చేరుకున్నాడు. పగలు గిరిప్రదక్షణ చేస్తే ఎండకు కాళ్లు కాలుతాయని ఈ నెల 8న రాత్రి గిరిప్రదక్షణ చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేసి గొంతు కోశారని, రాత్రంతా కొన ఊపిరితో కొట్టుకుంటూ రోడ్డుపైనే పడి ఉన్నాడని, 9న ఉదయం అక్కడి పోలీసులు చూసి ఆస్పత్రికి తరలించారని చెబుతున్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో 9న వారు వెళ్లే సరికి విద్యాసాగర్ ఆస్పత్రిలో మృతి చెంది ఉన్నాడు. ఈ నెల 10న పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు భౌతికకాయాన్ని తలిదండ్రులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకవచ్చి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ విద్యాసాగర్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. రవీందర్‌కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉండగా ఇద్దరు కుమార్తెల వివాహాలు జరిగాయి. కుమారుడు కూడా ప్రయోజకుడై ఉద్యోగం చేస్తుండటంతో త్వరలోనే వివాహం చేయాలనుకున్నారు. ఇంతలోనే దొంగల చేతిలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, తోబుట్టువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యాసాగర్ మృతితో ఇందిరానగర్ కాలనీలో విషాదఛాయలు అములుకున్నాయి.

అబార్షన్ల కేసులో వెళ్లారు..వచ్చారు

- బెయిల్‌పై విడుదలైన గాయత్రి ఆసుపత్రి నిర్వాహకుడు శివకుమార్
- ల్యాబ్ నిర్వాహకుడికి అదేరోజు స్టేషన్ బెయిల్
- మిస్టరీగా మరో ఆసుపత్రి

భువనగిరి టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఒకే రోజు ఇద్దరు గర్భిణులకు అబార్షన్ చేసిన కేసులో గాయత్రి ఆసుపత్రి నిర్వాహకుడు శివకుమార్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ అమానుషం సోమవారం వెలుగుచూసింది. దీంతో లింగ నిర్ధారణ పరీక్ష చేసిన ఎస్ఎల్ఎన్ఎస్ ల్యాబ్, అబార్షన్లు చేసిన గాయత్రి ఆసుపత్రిలో పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అదేరోజు తనిఖీలు చేసి కేసులు నమోదుచేశారు. ఈ మేరకు ల్యాబ్‌లోని స్కానింగ్ మిషన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఆసుపత్రి నిర్వాహకులైన వైద్య దంపతులు హీరేకార్ శివకుమార్, గాయత్రి, అబార్షన్లు చేయించుకున్న ఇద్దరు మహిళలు, ఎస్ఎల్ఎన్ఎస్ ల్యాబ్ నిర్వాహకుడు డాక్టర్ దంతూరి పండుగౌడ్‌పై కేసులు నమోదుచేశారు.

అయితే లింగనిర్ధారణ పరీక్ష చేసినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ ల్యాబ్ నిర్వాహకుడు డాక్టర్ పాండుగౌడ్‌కు పోలీసులు అదే రాత్రి స్టేషన్ బెయిల్ ఇవ్వగా ఆసుపత్రి నిర్వాహకుడు శివకుమార్‌ను అరెస్ట్ చేసి అదే రోజు రాత్రి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే శివకుమార్ శుక్రవారం బెయిల్‌పై విడుదల కాగా అతడి భార్య, మిగతా ఇద్దరిపై పోలీసులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సంఘటన జరిగిన మూడు రోజుల అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆసుపత్రి, ల్యాబ్ ఏడు రోజులలో సమాధానం ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కానీ గడువు ముగియలేదంటూ నేటికీ ఆసుపత్రి, ల్యాబ్ నిర్వాహకుడు మాత్రం ఇతర ప్రాంతాలలో తమ విధులను యధావిధిగా కొనసాగిస్తున్నారని పలువురు అంటున్నారు.

దీంతో ఈ ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుల్లో ఒకరు దుర్ఘటన జరిగిన రోజు నుంచే స్వేచ్ఛగా తిరుగుతుండటం, మరొకరు శనివారం బెయిల్‌పై విడుదల కావడం, మిగతా ముగ్గురితో పాటు ఆసుపత్రి ల్యాబ్‌పై నిబంధనల పేరుతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అంతేకాక పలు విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. అయితే చట్ట, నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని, దోషులకు శిక్షలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యశోద, పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్ తెలిపారు.

లింగనిర్ధారణ, అబార్షన్స్‌లో పట్టణంలోని ఓ ప్రముఖ ఆసుపత్రి పాత్రను పలువురు అనుమానిస్తున్నారు. ఆ ప్రముఖ ఆసుపత్రి నిర్వాహకుడు కూడా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ అబార్షన్స్ చేస్తున్నాడని కానీ తనకున్న పరిచయాలతో తనిఖీలు, కేసుల నుంచి తప్పించుకుంటున్నాడని అంటున్నారు. వాస్తవానికి గాయత్రి ఆసుపత్రిపై తనిఖీలు జరిగిన రాత్రి ముందు రోజే ఆ ప్రముఖ ఆసుపత్రిలో ఓ మైనర్ బాలికకు అబార్షన్ జరిగిందని, ఆ బాలిక రెండు రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉందని ప్రచారం సాగుతోంది. అయినప్పటికీ ఏ అధికారి ఆ ప్రముఖ ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శలు, అంతేకాక ఇద్దరు గర్భిణుల అబార్షన్స్ ఉదంతంలో ఎస్ఎల్ఎన్ఎస్ ల్యాబ్‌లో నిర్వహించిన లింగ నిర్ధారణ పరీక్షలలో ఓ గర్భిణికి ఆ ప్రముఖ ఆసుపత్రిలో ముందు రోజే లింగ నిర్ధారణ పరీక్షను నిర్వహించినట్లు సమాచారం. కానీ పలు కారణాలతో వెలుగుచూడలేదని పలుఆసుపత్రుల, ల్యాబ్‌ల నిర్వాహకులు అంటున్నారు. ఏదేమైనా ఆ ప్రముఖ ఆసుపత్రి చీకటిపనులను వెలుగు తీయాల్సిన బాధ్యత అధికారులదే అని మహిళా సంఘాలు తెలిపాయి.



హుజూర్‌నగర్‌లో గోరింటాకు వేడుకలు

హుజూర్‌నగర్ , జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజర య్యారు. ప్రభుత్వం అధికారికంగా గోరింటాకు వేడుకలు నిర్వహించాలని మహిళలు కోరారు.కార్యక్రమంలో అట్లూరి మంజుల, పేరురి జ్యోతి, పద్మావతి, వెంకటలక్ష్మి, అనురాధా, మంగమ్మ, ఇందిర, శోభ, ఓరుగంటి రాజ్యలక్ష్మి, కళమ్మ, శోభ, గరిణే ఉమామహేశ్వరి, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో నగదు, సామగ్రి దగ్ధం

పాలకవీడు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నగదు, సామగ్రి దగ్ధమైంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మహంకాళిగూడెం గ్రామానికి చెందిన అడావత్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆరుబయట వరండాలో నిద్రిస్తున్నాడు. శుక్రవారం తెల్లారుజామున మూడు గంటల సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగి ఇంట్లోని రూ.లక్ష విలువ చేసే ఫర్నీచర్, రూ.60వేల నగదు కాలి బూడిదైనట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి బాధితుడు వేడుకుంటున్నాడు.

పగలే దొంగల హల్‌చల్

తిరుమలగిరి రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో పట్టపగలే దొంగలు హల్‌చల్ చేశారు. రూ. 6 లక్షల విలువైన 6 తులాల బంగారం, 20 తులాల వెండి, సుమారు రూ.50వేలు దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తొండ గ్రామంలో గురువారం ఉదయం సుమారు 11 గంటల నుంచి 1 గంట వరకు గ్రామానికి చెందిన ఈరెంటి యాకస్వామి ఇంటి తలాలు పగలగొట్టి అరతులం కమ్మల బుట్టాలు, అరతులం మాటీలు, 20 తులాల వెండి పట్టీలు, రూ.3 వేల నగదు, నాగులగాని వెంకన్న ఇంటిలో రెండున్నర తులాల బంగారం, జలగం సురేష్ ఇంటిలో 2 తులాలు బంగారం దొంగిలించినట్లు తెలిపారు. వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమైన సమయం చూసుకొని దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. పోలీసులు నిఘా పెట్టి భద్రత కల్పించాలని కోరుతున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీం వచ్చి పరిశీలించినట్లు బాధితులు తెలిపారు.

రాజస్థాన్‌కు చెందిన బాల కార్మికులకు విముక్తి

కనగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డులోని ఓ టీ స్టాల్‌లో పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు బాలకార్మికులకు అధికారులు విముక్తి కల్పించారు. నల్లగొండ సబ్ డివిజన్ ముస్కాన్ ఎలెవన్ చైల్డ్ హెల్ప్ లైన్, లేబర్ డిపార్ట్‌మెంట్, ఆశ్రిత ఎన్‌జీవో సభ్యులు శుక్రవారం సంయుక్తంగా పలు దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. మాజీసా స్వీట్ హౌస్, టీస్టాల్‌లో 17 ఏళ్లలోపు వయస్సు ఉన్న రాజస్థాన్‌కు చెందిన ఇరువురు బాలలు పనిచేస్తుండగా గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ ఇద్దరిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ముస్కాన్‌టీం ఇన్‌చార్జి ఫిర్యాదు మేరకు టీస్టాల్ యజమాని ప్రకాశ్ సింగ్‌పై కేసు నమోదు చేశారు. బాల కార్మికులకు వైద్య పరీక్షలు జరిపించిన అనంతరం నల్లగొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగిస్తామని ఏఎస్ఐ రామయ్య వివరించారు.

ఇసుక రవాణాకు అడ్డుకట్టేదీ?

డిండి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా డిండి మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. రాత్రి సమయంలో వాగులనుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని డిండి వాగుతో పాటు వావిల్‌కోల్, కందుకూరు, నెమలిపూర్, గోనబోయినపల్లి, బ్రహ్మణపల్లి వాగుల నుంచి ఇసుక తోడి ట్రాక్టర్ ఇసుకను రూ.5వేలకు విక్రయిస్తున్నారు. డిండి ప్రాజెక్టు ఎగువన వాగు నుంచి ఇసుక తీసి మండల కేంద్రానికి తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాల్సిన పోలీసులు నామమాత్రంగా జరిమానాలు వేసి విడిచిపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశిస్తున్నా స్థానికంగా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.

కారోబార్లకు మల్టీపర్పస్ కష్టాలు



శాలిగౌరారం గ్రామ పంచాయతీ కార్యాలయం

- జీవో 51తో ఉనికిని కోల్పోతున్న జీపీ సిబ్బంది
- సకాలంలో అందని వేతనాలు
- రికార్డులు రాసిన చేతితో పారిశుధ్య పనులు
- పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్
- ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకోలు

శాలిగౌరారం, జూలై 11(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి వస్తున్న కారోబార్లు మల్టీ పర్పస్ విధానంతో ఉనికిని కోల్పోయే స్థితికి చేరుకున్నారు. పెన్ను పట్టి రికార్డులు రాసి సిబ్బందితో పనులు చేయించే కారోబార్లు నేడు పార పట్టుకోవాల్సిన స్థితికి చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో కారోబార్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది కలిపి 58 వేల మంది పని చేస్తున్నారు. అయినా వారికి ఇచ్చేది కేవలం రూ. 9,500 మాత్రమే. ఆ వేతనాలు కూడా నెలనెలా రాకపోవడంతో వారు కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కారోబార్లు, బిల్ కలెక్టర్ల బాధలు అర్థం చేసుకొని వారిని మల్టీ పర్పస్ విధానం నుంచి విముక్తులను చేసి పాత పద్ధతినే కొనసాగించాలని కోరుతున్నారు. అలాగే ప్రతీ నెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉండే కారోబార్లు చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వచ్చే సరికి అన్ని పనులు చేసి పెడుతున్నారు. సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించడం, వీధి దీపాలు వేయించడం, డ్రైనేజీలతో పాటు శుభ,అశుభ కార్యక్రమాలైన వాళ్ల ఇంటి వద్ద పరిశుభ్రం గా ఉంచడం, పన్నులు వసూళ్లు, బోర్లు మోటార్లు ఖాళీపోతే మరమ్మతులు చేయించడం తదితర పనులు చూసుకుంటారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలోనూ వారి పాత్ర ఉంటుంది. అయితే ప్రభుత్వ మల్టీ పర్పస్ విధానంతో అన్ని పను లు వారే చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేని నిబంధనను వారికి వర్తింపజేయడంలో కారోబార్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఏళ్ల తరబడి పనిచేస్తూ బతుకీడ్చడం వారికి దుర్భరంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కారోబార్లు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో 569 మంది

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 71 మండలాల్లో 1780 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో కారోబార్లు 351 మంది, 210 మంది బిల్ కలెక్టర్లు, 1 జూనియర్ అసిస్టెంట్,ఏడుగురు క్లర్క్‌లు పని చేస్తున్నారు. అయితే 2020లో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్ల వివరాలను పంచాయతీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగా వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచింది. వీరిని పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని జీవో 51 నుంచి మినహాయింపు ఇవ్వాలని సిబ్బంది కోరుతున్నారు.


జీవో 51ని సవరించాలి



జీవో 51ని సవరించి అందులో నుంచి కారోబారు, బిల్ కలెక్టర్లను మినహాయించి పాత పద్ధతినే కొనసాగించాలి. ఎవరి పనులు వారే చేసుకునేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. కారోబార్ల ఉనికి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రతీ కారోబార్‌కు వర్క్‌చార్ట్ అందించాలి. పంచాయతీల్లో ఇప్పటి వరకు పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని ఆన్‌లైన్ చేయాలి. అప్పుడే పంచాయతీలపై ఆర్థికభారం పడకుండా ఉంటుంది. ఏ ప్రభుత్వ శాఖలో లేని నిబంధనను పంచాయతీల్లో అమలుచేయడం సబబు కాదు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతీనెలా గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలను వారి ఖాతాల్లో జమ చేయాలి.

- గంగారాం, రాష్ట్ర కార్యదర్శి, గ్రామ పంచాయతీ జేఏసీ

పూట గడవడం కష్టంగా ఉంది



ఏళ్ల తరబడి పనిచేస్తున్నా వచ్చే వేతనంతో పూట గడవటం కష్టంగా మారింది. వచ్చే వేతనం కూడా సకాలంలో రావడం లేదు. తెల్లవారింది మొదలు రాత్రి వరకు గ్రామాల్లో వెట్టి చాకిరీ చేయాల్సిందే. అయినా గుర్తింపు లేదు. ప్రతీ ఒక్కరూ మమ్మల్ని బెదిరిస్తుంటారు. కొత్త సర్పంచులు వచ్చినప్పుడల్లా ఎవరిని తీసివేస్తారోనని భయం. ఉద్యోగ భద్రత లేదు. సిబ్బందిని తీసివేయకుండా ప్రభుత్వ డీపీవోల ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలి. మల్టీపర్పస్ నుంచి మినహాయింపు ఇచ్చి మా పని మేమే చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలి. వేతనాలు నెలనెలా మా ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ ఒక్కరికి గుర్తింపు కార్డులు అందించాలి.

- ఎన్. యజ్ఞనారాయణ్, కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

సాగర్ ఎడమకాల్వకు

నీటి విడుదల నిలిపివేత

- ఖమ్మం జిల్లా తాగునీటి కోసం వారం రోజుల్లో 1.7 టీఎంసీల నీటి విడుదల


నీటి విడుదల నిలిపివేసిన సాగర్ ఎడమకాల్వ

నాగార్జున సాగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమకాల్వకు గురువారం అర్ధరాత్రి ప్రాజెక్టు అధికారులు నీటి విడుదలను నిలిపివేశారు. ఖమ్మం జిల్లా ప్రజల తాగునీటి అవసరాలకు పాలేరు జలాశయం నింపడానికి నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీన ఎడమకాల్వకు నీటి విడుదలను ప్రారంభించారు. రోజుకు సుమారు 3వేల క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తూ వారం రోజుల్లో 1.7 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 545.30 అడుగులుగా (199.5466టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4144 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 5244 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 1,24,800 క్యూసెక్కుల నీరు సాగర్‌కు చేరుతోంది. సాగర్ నుంచి కుడి, ఎడమ, వరద కాల్వలకు ఎలాంటి నీటి విడుదల లేదు.

వైభవంగా ఊంజల్ సేవోత్సవాలు


తిరువీధి సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది

యాదగిరిగుట్ట, జూలై 11(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. శివాలయంలో రామలింగేశ్వర స్వామి వారికి నిత్యపూజలు, యాగశాలలో చండీహోమం శైవాగమ పద్ధతి లో చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ. 13,24,771 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

సూర్యాపేటటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలను ఇచ్చి యువతను మోసం చేస్తున్నాయని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ ఆరోపించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపోరాటాల ద్వారానే యువత సమస్యలను పరిష్కారం లభిస్తుందని అన్నారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పీవైఎల్ జిల్లా అధ్యక్షుడిగా వాసా కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి వేర్పుల పరశురాం, ఉపాధ్యక్షుడు కట్టా రమేష్, సభ్యులను ఎన్నుకున్నారు.

నెలాఖరులోగా 'స్థానిక' రిజర్వేషన్లు!

(5వపేజీ తరువాయి)

గ్రామం యూనిట్‌గా రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా ఈ పదవులన్నింటికీ రిజర్వేషన్లు ప్రకటిస్తారని, రిజర్వేషన్ల ఖరారు పూర్తయ్యాక రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుందని భావిస్తున్నారు. తాజాగా, సమాచారం ప్రకారం ఆగస్టులో పరిషత్‌ల ఎన్నికలు పక్కాగా జరుగుతాయని, ఆగస్టు చివరి వారం లేదా సెప్టెంబరు మొదటి వారం లోపు గ్రామపంచాయతీల ఎన్నికలు కూడా పూర్తవుతాయని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

పరిషత్ ఎన్నికలకు సిద్ధమైన అధికార యంత్రాంగం

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. ఎంపీటీసీ స్థానాల పునర్విభజన పూర్తయింది. మరోవైపు పోలింగ్‌స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాలు తయారు చేశారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించారు. పోలింగ్ బీఎల్‌వోలు (బూత్‌లెవల్ ఆఫీసర్ల)కు శిక్షణ సైతం ఇస్తున్నారు.

ప్రభుత్వం ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించినా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 73 జడ్పీటీసీ స్థానాలతో పాటు, 766 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు, 73 ఎంపీపీ పదవులకు పరోక్ష ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో 1,730 గ్రామపంచాయతీలు ఉండగా, 1,730 సర్పంచ్ పదవులకు, సుమారు 17,500 వార్డు స్థానాలకు సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. పరిషత్‌లకు పార్టీల ప్రాతిపదికన, గ్రామపంచాయతీలకు పార్టీలతో సంబంధం లేకుండా ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. అందుకోసం వేర్వేరుగా బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ గుర్తులను ఇప్పటికే అధికారులు సిద్ధం చేశారు. ముందుగా పరిషత్‌లకు, తదుపరి పక్షం రోజుల వ్యవధిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఏ ఎన్నికలు నిర్వహించినా, ఫలితాలు ప్రకటించకుండా కోడ్ కొనసాగిస్తూ, ఆ తరువాతి ఎన్నికల ప్రక్రియలను ముగించాలని, తద్వారా గ్రామాల్లో ఘర్షణలకు ఆస్కారం లేకుండా చూడడంతో పాటు, పాలనాపర ఇబ్బందులను అధిగమించవచ్చనేది ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాల అభిప్రాయంగా తెలుస్తోంది.

జిల్లా	జడ్పీ స్థానాలు	ఎంపీటీసీ స్థానాలు
నల్లగొండ	33	353
సూర్యాపేట	23	253
యాదాద్రి	17	178
మొత్తం	73	784

రిజర్వేషన్లపైనే ఆశావహుల ఎదురుచూపులు

రిజర్వేషన్లను నెలాఖరులోగా ఖరారు చేయనున్నారనే సమచారంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏ వర్గానికి రిజర్వ్ అవుతుంది? ఎంపీటీసీ స్థానం ఏ కేటగిరీకి వెళ్తుంది? జడ్పీస్థానం? ఎంపీపీ పదవులు ఏ వర్గానికి దక్కుతాయి? అనే అంశంపై అంచనాలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లలో బీసీల కోటా పెరగడంతో మొత్తం రిజర్వేషన్లు 64శాతం వరకు రానున్నాయి. మండలం యూనిట్‌గానే గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవులకు రిజర్వేషన్లు కేటాయించనుండడంతో 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలో ఏ సామాజికవర్గ జనాభా ఏ గ్రామంలో ఎక్కువుంటుంది? ఎక్కడ ఏ రిజర్వేషన్ వర్తిస్తుందనే దానిపై అంచనాల్లో మునిగితేలుతున్నారు.

జిల్లా యూనిట్‌గా జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు ఖరారవనుండడంతో వాటిపైనా లెక్కలు కడుతున్నారు. అనుకూలించే రిజర్వేషన్ వస్తే పోటీకి సిద్ధమైన నాయకులు ఇప్పటి నుంచే ముందస్తు సన్నాహాలు చేసుకుంటున్నారు.

రిజర్వేషన్లు ఖరారైన మరుక్షణం గ్రామాల్లో, మండలాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులపై ఆశలు పెంచుకున్న స్థానిక నాయకులు రిజర్వేషన్లు అనుకూలంగా వస్తే కదనరంగంలోకి దూకేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్ పాలనలో గాడితప్పిన సంక్షేమం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నల్లగొండరూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమ రంగం గాడితప్పుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లో ఉండే విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజన హాస్టల్ విద్యార్థులకు గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులకు గత నెల డిసెంబరు నుంచి ఇప్పటి వరకు మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గిరిజన వసతిగృహాల్లో విద్యార్థులు ఏ విధంగా కడుపునిండా భోజనం ఏ విధంగా చేస్తారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాలు వానొస్తే వలవల గాలొస్తే గలగల అన్న రీతిలో ఉన్నాయని విమర్శించారు. అద్దె భవనాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారం నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, కుర్ర సైదానాయక్, కోరే రమేష్, కుంచం కావ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత మిథ్య

(5వపేజీ తరువాయి)

పథకం పక్కాగా అమలవుతుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

- దేవరకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 419 మంది విద్యార్థులు ఉండగా, గురువారం 345 మంది మధ్యాహ్న భోజనానికి హాజరయ్యారు. మెనూ ప్రకారం వెజిటేబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ చేయాల్సి ఉండగా గోంగూర పప్పు, చారు వడ్డించారు. 10 నెలలుగా మధ్యాహ్న భోజనానికి బిల్లులు రావడం లేదని, దీంతో అప్పు చేసి వంట చేస్తున్నామని ఏజెన్సీ నిర్వాహకురాలు జంగమ్మ తెలిపారు. వంట గదులు, మధ్యాహ్న భోజనానికి షెడ్లు లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో వర్షం వచ్చిరా, ఈదురుగాలులు వచ్చినా ఇబ్బందులుపడుతున్నారు. కొండమల్లేపల్లి జడ్పీహైస్కూల్‌లో మెనూ ప్రకారం వంట చేసినా, వడ్డించే ప్రదేశం అపరిశుభ్రంగా ఉంది. భోజ నం వడ్డించే ప్రాంతం చెత్తతో ఇబ్బందికరంగా కనిపించింది. విద్యార్థులు చెట్ల కిందనే భోజనం చేస్తున్నారు.
- మిర్యాలగూడ పట్టణంలోని బకాల్‌వాడీ పాఠశాలలో మెనూ అమలు చేస్తున్నా, పోషక విలువలు ఉండటం లేదు. మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీలో క్యారెట్, బీట్‌రూట్, ఆలు, బఠానీ లేకపోవడం, వెజిటబుల్ బిర్యానీలో కాయగూరలేవీ లేకుండా తాలింపేసి వడ్డించారు. ఏజెన్సీలకు సకాలంలో బిల్లులు అందడం లేదు. పచారీ కొట్లలో అప్పు తెచ్చి విద్యార్థులకు వండి పెడుతున్నామని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఏజెన్సీల నిర్వాహకులు పేర్కొన్నారు.
- నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి హైస్కూల్‌లో మెనూ ప్రకారం వెజిటబుల్ కిచిడీతో పాటు పప్పు, సాంబారు వడ్డించారు. వంట చేసేందుకు గ్యాస్ సదుపాయం, వంట గది లేకపోవడంతో పాఠశాల ఆవరణలో ఆరుబయట వంట చేస్తున్నారు. వర్షం వచ్చిన రోజు ఇబ్బందవుతోందని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.



చిట్యాల మండలం వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

షెడ్లు ఏర్పాటు చేసి బిల్లులు ఇవ్వాలి



మధ్యాహ్న భోజన బిల్లులు పది నెలలుగా రావడంలేదు. దీంతో రూ.2లక్షల వరకు అప్పు చేసి ఏజెన్సీ నిర్వహిస్తున్నాం. గదులు, షెడ్డు నిర్మాణం లేకపోవడంతో చెట్ల కిందనే వంట చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నాం. గుడ్ల బిల్లులతో పాటు మధ్యాహ్న భోజనం బిల్లులు మంజూరు చేయాలి.

- జంగమ్మ, మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకురాలు, దేవరకొండ ప్రభుత్వ పాఠశాల

ప్రభుత్వమే సరుకులు సరఫరా చేయాలి



అంగన్‌వాడీ కేంద్రాలకు సరపరా చేస్తున్న తరహా ప్రభుత్వ పాఠశాలలకు కూడా మధ్యాహ్న భోజనానికి సరుకులను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలి. అప్పుడు నాణ్యతలో ఢోకా ఉండదు. మాకు ఇప్పటి బిల్లులతో పాటు, గత ఏడాది రెండు నెలల పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది. కోడిగుడ్ల ధరలు మార్కెట్లో ఆరు రూపాయలు ఉంటే, మాకు ఐదు రూపాయలే చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ధరలను సవరించాలి.

- మేడి హంస, రేణుకదేవి సమభావన సంఘం అధ్యక్షురాలు, వట్టిమర్తి, చిట్యాల

యాదాద్రి భువనగిరి జిల్లాలో...


భూదాన్‌పోచంపల్లిలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

- యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందడం లేదు. మెనూ ప్రకారంగా మిక్స్‌డ్ కర్రీ, కిచిడీ చేయాల్సి ఉండగా, నాలుగైదురకాల కూరగాయలకు బదులు మొత్తం ఆలుగడ్డలు మాత్రమే కనిపించాయి. పప్పుచారులో పప్పుదినుసులు కరువయ్యాయి. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు దామోదర్‌రెడ్డిని వివరణ కోరగా, ప్రతీ రోజు మెనూ ప్రకారంగానే పెడుతున్నామని మిక్స్‌డ్ కర్రీలో ఆలుగడ్డలు, వంకాయలు, టమోటా వేసి వండితే, వంకాయాలు, టమోటాలు కరిగిపోయాయని అందువల్లే ఆలుగడ్డ లు మాత్రమే కనిపిస్తున్నాయని, భోజనం నాణ్యతలో ఎక్క డా రాజీలేదని పేర్కొన్నారు.
- బీబీనగర్ మండలంలోని జమీలాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. వంకాయ, ఆలుగడ్డ, టమాటతో తయారు చేసిన కూర, సన్నబియ్యంతో వండిన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించారు. హైస్కూల్‌లో మొత్తం 155మంది విద్యార్థులకు 129మంది హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో 46మంది విద్యార్థులకు 39మంది హాజరయ్యారు. భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మించినా వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు. బిల్లులు సరిగా రావడం లేదని, దీంతో భోజనం పెట్టాలంటే ఇబ్బందికరంగా ఉందని ఏజెన్సీ నిర్వహకులు లక్ష్మీ, బాలమ్మ తెలిపారు. అప్పుచేసి భోజనం అందిస్తున్నామని, నాలుగు నెలల కోడిగుడ్ల బిల్లులు, నాలుగు నెలల కార్మికుల వేతన బిల్లులు పెండింగ్ ఉన్నాయని వారు తెలిపారు.
- వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట గది శిథిలావస్థకు చేరింది. ఓ వైపు గోడకు పగుళ్లు ఏర్పడి కూలడానికి సిద్ధంగా ఉంది ఆ వంటగదిలోనే ఏజెన్సీ నిర్వాహకులు వంట చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన వంటగది విషయాన్ని విద్యార్థి సంఘం నాయకుల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనపడలేదు. వర్షకాలంలో గోడ కూలే ప్రమాదం ఉంది.
- బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి ఉన్నత పాఠశాలలో వండిన అన్నంలో రాళ్లు వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. అదే గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో వంటశాల లేక రెండు పాఠశాలలకు సంబంధించిన ఏజెన్సీలు జడ్పీ హైస్కూల్‌లోనే ఒకే చోట వంటలు వండుతున్నారు. అన్నం మాత్రం వేర్వేరుగా, కూరలు మాత్రం రెండు పాఠశాలలకు కలిపి వండుతున్నారు.



నేడు తిప్పర్తికి మంత్రి వెంకట్‌రెడ్డి రాక

తిప్పర్తి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం తిప్పర్తి మండలానికి రానున్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో నూతనంగా నిర్మించిన అదనపు సమావేశం హాల్‌ను ఆయన ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా అధికారులు ఆస్పత్రి వద్ద స్వాగత ఏర్పాట్లు చేశారు.

నేడు కొప్పోలు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

కేతేపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పోలు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ తెలిపారు. కొప్పోలు సబ్‌స్టేషన్ పరిధిలోని భీమారం, కొప్పోలు ఫీడర్లకు చెందిన 33/11 కేవీ విద్యుత్ లైన్లలో పెరిగిన చెట్లను నరికివేయనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మండలంలోని కొప్పోలు, భీమారం, ఉప్పలపహాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

సమాచారం

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న మండల వైద్యాధికారి శ్వేత

కట్టంగూరు, జూలై11(ఆంధ్రజ్యోతి): ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి శ్వేత అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఈవో అంబటి అంజయ్య, ఏపీవో రాంమోహన్, ఏపీఎం సైదులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

మర్రిగూడ, జూలై 11(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనాన్ని పెంపొందించే సమూహాన్ని పర్యావరణ క్లబ్ అంటారని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉడావత్ లచ్చిరాంనాయక్ అన్నారు. ఆ పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల విద్యార్థులకు ఏకో క్లబ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు సూచించారు. సహజ వనరులను పరిరక్షణ, చెట్ల పెంపకం, వ్యర్థాల, నిర్వహణ రీసైక్లింగ్‌పై హరిత బృందంపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, మంజులత, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తపస్‌లో చేరిక



సభ్యత్వాన్ని తీసుకుంటున్న సైదులు

నల్లగొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూటీఎస్ అసోసియేట్ మాజీ అధ్యక్షుడు బోస్క సైదులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్‌లో చేరారు. మండలంలోని నర్సింగ్‌బట్ల గ్రామంలో శుక్రవారం జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంఘం ఉపాధ్యాయులు చేపడుతున్న కృషికి ఆకర్షితులై తపస్‌లో చేరినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తపస్ ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్, యాదగిరి, రామకృష్ణ ఉన్నారు.

ఏపీవోగా జయరాజ్

మర్రిగూడ, జూలై 11(ఆంధ్రజ్యోతి): మర్రిగూడ ఉపాధిహామీ పథకం ప్రాజెక్టు అధికారిగా జయరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం డిండి మండలంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న జయరాజు మర్రిగూడ ఏపీవోగా బదిలీ అయ్యారు.

ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటును నిలిపి వేయాలి

నల్లగొండరూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): లీడ్ క్యాప్‌కు కేటాయించిన భూమిలో అనధికారికంగా వేరే ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించని సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని దండంపల్లి గ్రామంలో సర్వే నం.154లోని సుమారు 25 ఎకరాల భూమిని, గతంలో లీడ్ క్యాప్ సంస్థకు కేటాయించారు. దళిత, నిరుపేద యువతకు శిక్షణ ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం, ఈ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ ట్రైనింగ్ సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమం చేశారని ఆరోపించారు. ఆ సెంటర్‌పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గరుడప్రసాదం పంపిణీ

నార్కట్‌పల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని శాపల్లి కమలాద్రిగుట్టపై కొలువై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో శుక్రవారం భక్తులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ అనువంశిక అర్చకుడు కారంపూడి నర్సింహచార్యులతో మూలమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించిన అనంతరం ఆరుగురు దంపతులకు స్వామివారి గరుడ ప్రసాదాన్ని అందజేశారు. గరుడ ప్రసాదం స్వీకరించిన దంపతులకు సంతాన యోగం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

బడి.. సమస్యల ఒడి



ఇండ్లూరు పాఠశాలలో అసంపూర్తిగా భవనం

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కరువు
- అసంపూర్తిగా పనులు
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

తిప్పర్తి, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వ బడిలో సౌకర్యాలు లేకనే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నట్లు తెలుసుకున్న ప్రభుత్వాలు గతంలో మన ఊరు మనబడి, ప్రస్తుత ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల అనే కార్యక్రమాలతో ప్రత్యేక నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. అయినా కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయినా మరికొన్నింటిలో మాత్రం అంసంపూర్తిగానే పనులు నిలిచిపోయాయి. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులకు సరిపడా డెస్క్ సౌకర్యాలతో ఉన్న బెంచీలు ఏర్పాటు చేసేలా సంబంధిత కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు.

అసంపూర్తిగానే పనులు

తిప్పర్తి మండల వ్యాప్తంగా మొత్తం 46 పాఠశాలలు ఉండగా అందులో మన ఊరు మనబడి కార్యక్రమంలో 15పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో 4పాఠశాలల్లో మాత్రమే పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యాయి. మిగతా ఉన్న 11 పాఠశాలల్లో మాత్రం పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అమ్మ ఆదర్శపాఠశాల కార్యక్రమంలో 27 పాఠశాలలను ఎంపిక చేశారు. వాటిలో కూడా కనీస వసతులు పూర్తి కాకుండా సుమారు 10 పాఠశాలలకు పైనే ఉన్నాయి. ఇవి పరిశీలించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు అసంపూర్తిగా ఉండడానికి గల కారణాలు మాత్రం కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు రాకపోవడమేనని పలు పాఠశాలల ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. నాణ్యత, అసంపూర్తి పనులపై ఆరా తీసిన నాథుడే కరువయ్యారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల అవస్థలు...

మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల్లో ఇప్పటి వరకు డెస్క్ బెంచీలు రాలేదు. బెంచీలు లేని పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు కింద బండలపైనే కూర్చోవాల్సి వస్తోంది. అదే విధంగా చిన్నారులు కాళ్లకు చెప్పులు లేకుండా తిరుగుతుండటంతో కాళ్లకు ఎలర్జీ వచ్చి దురదతో ఎక్కువ మంది విద్యార్థుతు బాధపడుతున్నట్లు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

పనులు పూర్తి చేయిస్తాం

ఇప్పటి వరకు పనులు పూర్తి కాని పాఠశాలల వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం. కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు పూర్తిగా పనులు చేయకపోవడం వల్ల వారికి రావాల్సిన బిల్లులు రాలేదని తెలిసింది. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించే విధంగా కృషి చేస్తాం.

- నర్సింహనాయక్, ఎంఈవో, తిప్పర్తి

మౌలిక సదుపాయాలు కల్పించాలి



పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరాం. సరైన వసతులు లేక విద్యార్థులు తీవర ఇబ్బందులు పడుతున్నారు. మౌలిక వసతులపై అధికారులకు విన్నవించాం. ఉపాధ్యాయుల సమావేశాల సమయాల్లో కూడా పాఠశాల సమస్యలపై తెలియజేశాం. ముఖ్యంగా బెంచీలు, తాగునీరు లాంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు.

- ఎండీ. శౌకత్‌అలీ, హెచ్‌ఎం, ఇండ్లూరు

అపరిశుభ్రంగా మూత్రశాలలు

విద్యార్థుల మూత్రశాలలు, తాగునీటి ప్లాట్‌ఫామ్, బ్లాక్ బోర్డులు కూడా ఎక్కడ పూర్తిస్థాయిలో ఏర్పాటుకు నోచుకోలేదు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మూత్రశాలల్లో నిల్వనీరు లేకుండా బయటకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయలేదు. వర్క్‌ఆర్డర్ ప్రకారం మూత్రశాలలో టైల్స్ వేసే పనులు కూడా అసంపూర్తిగానే ముగించేశారు. దీంతో మూత్రశాలలు దుర్గంధాన్ని వెదజల్లుతుండటంతో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం లేకపోలేదు.

మొక్కలను అందుబాటులో ఉంచాలి

మర్రిగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవం సందర్భంగా మొక్కలను అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో మున్నయ్య అన్నారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీల పెంపకాలను ఆయన పరిశీలించారు. తమ్మడపల్లి గ్రామంలో నర్సరీ ద్వారా 3 వేల మొక్కలను పెంచినట్లు తెలిపారు. వాటిని వనమహోత్సవ కార్యక్రమానికి నాటడానికి సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. మొక్కలు ఎండిపోకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు ఎండిపోతే నాణ్యమైన విత్తనాన్ని తీసుకొని మొక్కలు ఎదిగే విధంగా చూడాలని వారు సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ: మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన లచ్చిరాం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతనితో 10వ తరగతి చదివిన యరగండ్లపల్లి గ్రామానికి సామాజిక కార్యకర్త టీఆర్‌ఎస్ నాయకుడు సంతోష్‌యాదవ్ శుక్రవారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి భరోసా ఇచ్చి నెలకు సరిపోను సామగ్రితో పాటు 50 కేజీల బియ్యం రూ.5 వేల నగదు అందజేశారు. అతని వెంట స్నేహితులు వెంకటరమణారెడ్డి, యాదయ్య, రమేష్, శ్రీను, చందు నాయక్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ అమలు హర్షణీయం



నకిరేకల్‌లో సీఎం, మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నకిరేకల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీను అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేశారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కొండ వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాసారపు వెంకన్న, కందాళ భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు: ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడంపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కట్టంగూరులో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు గరుడప్రసాదం అందజేత

నార్కట్‌పల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని శాపల్లి కమలాద్రిగుట్టపై కొలువై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో శుక్రవారం భక్తులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ అనువంశిక అర్చకుడు కారంపూడి నర్సింహచార్యులతో మూలమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించిన అనంతరం ఆరుగురు దంపతులకు స్వామివారి గరుడ ప్రసాదాన్ని అందజేశారు. స్వామివారి కొలువై ఉన్న సింహాసనంలో గరుత్మంతుడు స్థిర నివాసం ఉన్న కారణంగా ఈ స్వామివారి గరుడ ప్రసాదం స్వీకరించిన దంపతులకు సంతాన యోగం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

బోనాల పండుగ మహోత్సవం రేపు



కాళీకామాత దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నకిరేకల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్‌లోని స్వయంభు కాళీకామాత అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా ఈ నెల 13వ తేదీన భక్తులు బోనాలు సమర్పించనున్నారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు పంచామృత ఫల రసాలతో అభిషేకం, అమ్మవారికి కూరగాయలతో విశేష అలంకరణ, అష్టోత్తర శతనామార్చన, మహానైవేద్యం, హారతి, తీర్థప్రసాద వితరణ, గోత్రనామార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, గౌరవ అధ్యక్షుడు కందాళ లక్ష్మీనారాయణరెడ్డి, గౌరవ సలహాదారుడు యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, లఖిశెట్టి సత్యనారాయణ, గర్రె మురళీమోహన్, కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్, దికొండ ప్రకాష్, చందుపట్ల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

మునుగోడురూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): యూరియా వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వాడకాన్ని నివారించాలని, తగ్గించడానికి ప్రత్యామ్నాయాలు ఉన్నాయని అన్నారు. యూరియా బదులుగా సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్టతో పాటు కంపోస్ట్ పశువుల ఎరువులు, జీవ ఎరువులు వాడటం వల్ల నేల ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని అన్నారు. అంతేకాక పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడతాయి. క్రమబద్ధమైన పోషక యాజమాన్యం రసాయన, సేంద్రియ, జీవ ఎరువులను కలిపి ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో తేలుకుంట్ల వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మార్కెట్‌లో 11గ్రామాల విలీనం

- మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి

చిట్యాలరూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా వేచి చేస్తున్న చిట్యాల వ్యవసాయ మార్కెట్‌లో 11గ్రామాలను ప్రభుత్వం విలీనం చేయడంతో మార్కెట్ పరిధి పెరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని చైర్‌పర్సన్ నివాసంలో శుక్రవారం వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. చిట్యాల మార్కెట్ పరిధిలో ఏన్నో ఏళ్లుగా 11 గ్రామాలు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉన్నాయని, ఒకే మండలంలో ఉన్న గ్రామాలు ఇతర మార్కెట్‌లో ఉండటం పరిపాలన, రెవెన్యూపరంగా ఇబ్బందులు ఉండేవన్నారు. పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, వెలిమినేడు, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్ గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండేవని ఆ గ్రామాలను చిట్యాల మార్కెట్‌లో కలపాలని ప్రజాప్రతినిధులకు విన్నవించినట్లు తెలిపారు. 11 గ్రామాల విషయాన్ని తమ పాలకవర్గం ప్రమాణ స్వీకారం రోజున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే, ఎంపీల కృషితో ప్రభుత్వం ఆయా గ్రామాలను విలీనం చేసిందని వెల్లడించారు. ఏన్నో ఏళ్ల కల నెరవేరిందని, అందుకు సంతోషకరమైన విషయమని రైతులకు ఇబ్బందులు తప్పాయని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు ప్రజాప్రతినిధులకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అమలుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చిందని, 42శాత రిజర్వేషన్‌పై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీ సీల పక్షపాతి అని నిరూపితమైందని అన్నారు. ఏ పార్టీ అయినా ప్రభుత్వమైనా ఎన్నికల సమయాల్లో బీసీలకు న్యాయం చేస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేశాయే తప్ప రిజర్వేషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కూడా బీసీల ఓట్లు దండుకుంది తప్ప న్యాయం చేయలేదని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ నిచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా బీసీలకు రిజర్వేషన్లపై ఆమోదింపజేయడం హర్షించదగ్గ విషయమని, చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయమని పేర్కొన్నారు. బీసీలకు మరింతగా న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వమని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వమని, అందుకు బీసీల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, మేడి శ్రీను, వీరస్వామి, కాటం సత్తయ్య, సాగర్ల నరేష్‌యాదవ్, దామనూరి పృథ్వీ, మునుగోటి భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన కోమటిరెడ్డి సోదరులు

నార్కట్‌పల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని తమ స్వగ్రామం బ్రాహ్మణవెల్లంలలో వరుసకు సోదరుడైన సమీప బంధువు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి గురువారం చనిపోగా శుక్రవారం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గోపలాయపల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొని ఆయన పాడె మోశారు. కృష్ణారెడ్డితో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. అంత్యక్రియలు పూర్తయ్యేవరకు అక్కడే ఉన్నారు. కృష్ణారెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు వడ్డే భూపాల్‌రెడ్డి, బండ సాగర్‌రెడ్డి, పవన్ మోటార్స్ ఎండీ కోమటిరెడ్డి చంద్రపవన్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి : సైదులురెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సైదులురెడ్డి

నల్లగొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సైదులురెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం యజమాన్యంలోని ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు గ్రేడ్ -2 హెడ్‌మాస్టర్ల పదోన్నతులను వెంటనే ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాసం ప్రభాకర్, రాష్ట్ర బాధ్యులు బుచ్చిరాములు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూదిగామ స్వామి, సంపత్‌కుమార్, ధర్మానాయక్, సైదయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాంభవీదేవికి భక్తుల ప్రత్యేక పూజలు



చిట్యాలరూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆషాఢ మాస శుక్రవారం సందర్భంగా శ్రీ మహమ్మాయి శాంభవీదేవీ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు పాల్గొన్నారు. అమ్మవారికి గ్రామానికి చెందిన వనపర్తి శివరాణి-సంతోష్ అభిషేక కార్యక్రమాలను నిర్వహించి పూజల్లో పాల్గొన్నారు. భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పురోహితులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎలక్ట్రికల్ బస్సులు రైట్... రైట్

(5వ పేజీ తరువాయి)

జిల్లా నుంచి ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఎలక్ట్రికల్ బస్సులను దూర ప్రాంతాలతో పాటు ఇంటీరియల్ ప్రాంతాలకు నడిపించకూడదని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చార్జింగ్‌పై ఆధారపడిన ఎలక్ట్రికల్ బస్సులను దూర ప్రాంతాలకు పంపిస్తే అక్కడ చార్జింగ్ చేసే అవకాశం ఉండనందున ప్రధాన పట్టణాలకు మాత్రమే ఎలక్ట్రికల్ బస్సులను పరిమితం చేయనున్నారు. ఒకసారి చార్జింగ్ చేస్తే సుమారు 300కి.మీల వరకు ప్రయాణించే వీలు ఉంటుంది. ఆర్టీసీ అధికారులు 270కి.మీల వరకు ఒకసారి చార్జింగ్ చేస్తే నడిపించే అవకాశం ఉందని భావిస్తూ అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు ఎలక్ట్రికల్ బస్సులు వెళ్లినప్పుడు ట్రాఫిక్‌లో చార్జింగ్ ఎక్కువ వినియోగమయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు.

పసుపు మంగళకరానికి ప్రతిరూపం

చండూరు రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అన్ని రంగుల్లో పసుపు పచ్చ రంగు మంగళకరంగా చూస్తారని ఇది హిందూ సంప్రదాయాల్లో భాగమని అంగన్‌వాడీ టీచర్ సునీత అన్నారు. మండల పరిధిలోని కోటయ్యగూడెం, లక్కినేనిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పసుపుపచ్చ రంగు (యెల్లో కలర్ డే) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు కలర్ పరిచయం చేసి వివరించాలనే అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పసుపు పచ్చ రంగును పరిచయం చేసినట్లు తెలిపారు. పరిసరాలలో లభించే పసుపు రంగు పూలు, పండ్లు, వస్తువులపై వారికి అవగాహన కల్పించామన్నారు.

బెల్లి జనార్దన్‌కు సన్మానం




జనార్దన్‌ను సన్మానిస్తున్న మనం ప్రతినిధులు

నకిరేకల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన బెల్లి జానర్దన్ భారత్ సేవా విభూషణ్ నేషనల్ అవార్డుకు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన్ను శుక్రవారం మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. చక్రవర్తి ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాలు చురుకుగా చేసినందుకు తనను మనం ప్రతినిధులు సన్మానించడం సంతోషంగా ఉందని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మనం ఫౌండేషన్ ప్రతినిధులు ఈఎస్ నల్లపురాజు, సినీహీరో రాజేంద్రకుమార్, ప్రణయ్, దైవాజ్ఞశర్మ, శివలీల, ప్రసాద్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 36.0
కనిష్ఠం 23.2

ANDHRAJYOTHY



నల్లగొండ

5

శనివారం 12 జూలై 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	546.00 (201.0530)	1,48,864	29,190
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.63 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	152.984	8,260	5,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



నెలాఖరులోగా.. స్థానిక రిజర్వేషన్లు!

- తొలుత పరిషత్‌లకు, ఆపై పంచాయతీలకు కేటాయింపు
- ఆగస్టులో ఎన్నికలుంటాయనే అంచనా
- రిజర్వేషన్లు తేలితే రంగంలోకి దూకేందుకు సిద్ధమవుతున్న నాయకులు

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిపై ఉన్న సీలింగ్ తొలగించేందుకు ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం కానుంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

రిజర్వేషన్లపై స్పష్టత రాకపోవడంతో ఏడాదిన్నరగా గ్రామపంచాయతీలు, ఏడాది కాలంగా జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాజాగా బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావడంతో ఇక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈనెలాఖరులోగా పరిషత్‌లకు, పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారైతే ఆగస్టులో తొలుత పరిషత్ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామపంచాయతీల ఎన్నికలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు

బీసీలకు 42శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతంతో పాటు అన్ని కేటగిరీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం అమలుచేయనుంది. ఆర్డినెన్స్ విడుదలైన వెంటనే పంచాయతీరాజ్ కమిషనర్ ద్వారా రిజర్వేషన్ల కోటా, కేటాయింపులకు ఉత్తర్వులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే కలెక్టర్లు, ఆర్డీవోల నేతృత్వంలో రిజర్వేషన్లు ఖరారు చేసి ఆ తరువాత ప్రకటిస్తారు. జిల్లా పరిషత్ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ పదవులకు జిల్లా యూనిట్‌గా, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవులకు మండలం యూనిట్‌గా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు...

- మిగతా 7వ పేజీలో...



మధ్యాహ్న భోజనంలో.. నాణ్యత మిథ్య

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ఉద్దేశించిన మధ్యాహ్నభోజన పథకం లక్ష్యం గాడితప్పింది. నాలుగు నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో సక్రమంగా భోజనం వడ్డించలేకపోతున్నామని నిర్వాహకులు చెబుతుండగా, మెనూ సక్రమంగా అమలు చేయకుండా వండివారుస్తున్నారనే అంశం 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో వెల్లడైంది.

- (ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)

- పలు పాఠశాలల్లో లోపించిన మెనూ
- ధరలు పెరగడంతో కోడిగుడ్లలో కోత
- తక్కువ ధరకు వచ్చే కూరగాయలతోనే వంటలు

మధ్యాహ్నభోజన పథకం అమలుపై ఉమ్మడి జిల్లాలో పలుస్కూళ్లను 'ఆంధ్రజ్యోతి' బృందం పరిశీలించింది. కొన్ని పాఠశాలల్లో మిక్స్‌డ్ కర్రీ అంటే నాలుగైదు రకాల కూరగాయల స్థానం లో తక్కువ ధర ఉన్న కూరగాయల రకాలను రెండింటి ని ఎక్కువగా వేసి మిగిలి న ఒకటి, రెండు రకాలు వాడుతున్నారు. పప్పుచారులో పప్పుదినుసుల కంటే నీరే ఎక్కువగా ఉంటోంది. ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్‌స్టవ్ వాడకుండా కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి జడ్పీ హైస్కూల్‌లో మెనూ అమలు కావడం లేదు. నిర్వాహకు లు సమ్మెలో ఉండటంతో కూరగాయలు తేనందున మెనూ ప్రకారం వండలేదని ఉపాధ్యాయు లు తెలిపారు. మెనూ ప్రకారం గురువారం చేసే వెజిటెబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజ్ కూర వండాల్సి ఉండగా, దోసకాయ పప్పుకూర, చింతపండు వేసిన చారు వడ్డించారు. వంటకు కృష్ణా జలాలు వినియోగించాల్సి ఉండగా, కనెక్షన్ ఉన్నప్పటికీ నీళ్లు రావడంలేదు. దీంతో ఫిల్టర్ నీటిని వినియోగిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రభుత్వం సరుకులు సరఫరా చేసే మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలకూ సరఫరా చేస్తే మధ్యాహ్నభోజన...

- మిగతా 7వ పేజీలో...

పునరావాసం కల్పించేంత వరకు
పనులను అడ్డుకుంటాం



పనులను అడ్డుకుంటున్న నిర్వాసితులు

చర్లగూడెం నిర్వాసితుల హెచ్చరిక

మర్రిగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చర్లగూడెం రిజర్వాయర్‌తో భూములు, ఇళ్లు కోల్పోయిన తమకు పునరావాసం కల్పన, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించేంతవరకు పనులను అడ్డుకుంటామని గ్రామస్థులు హెచ్చరించారు. శుక్రవారం పనులను అడ్డుకుని క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూనిర్వాసిత కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న చర్లగూడెం రిజర్వాయర్‌తో ఇళ్లు, భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇప్పటివరకు అధికారులు పునరావాసంగానీ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ గానీ అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కల్పించేందుకు గత నెల చింతపల్లి మండలం వరకాల పంచాయతీ సర్వే నెంబరు 173లో ప్రభుత్వ భూమిని చండూరు ఆర్డీవో శ్రీదేవి పరిశీలించినా నేటికీ అతీగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదలశాఖ అధికారులు 345 మందిని పునరావాసానికి అర్హులుగా గుర్తించారని, నేటికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. సమస్యలను పరిష్కరించేంతవరకు పనులను, వాహనాలను అడ్డుకుంటామని, అధికారులు సమాధానం చెప్పేంతవరకు క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నాను విరమించేది లేదని స్పష్టంచేశారు. ధర్నా మధ్యాహ్నం 12.30 నుంచి 3.30గంటల వరకు సాగింది. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ ఈఈ రాములునాయక్, డీఈ కాశీం అక్కడికి చేరుకొని వారం రోజుల్లో పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నిర్వాసితులు ధర్నాను విరమించారు.

ఎలక్ట్రికల్ బస్సులు రైట్.. రైట్..



నల్లగొండ డిపోలో సిద్ధమైన చార్జింగ్ పాయింట్

- నేడు లాంఛనంగా 10 బస్సులు ప్రారంభం
- మరో వారంలో 40 బస్సులను నడపనున్న ఆర్టీసీ
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో స్పందించిన ఆర్టీసీ, విద్యుత్‌శాఖ అధికారులు

జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ పనులతో పాటు చార్జింగ్ పాయింట్‌ల ఏర్పాటు ఆలస్యం కావడంతో జిల్లాకు వచ్చిన ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లుపై పరుగులు పెట్టకుండా నార్కట్‌పల్లి డిపో ఆవరణకే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో 'ఎలక్ట్రికల్ బస్సుల పరుగులు ఎన్నడో?' శీర్షికన ఈ నెల 7న 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీంతో ఆర్టీసీతోపాటు విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్ పనులతో పాటు చార్జింగ్ పాయింట్‌లకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే పనులను ఎట్టకేలకు పూర్తి చేశారు. దీంతో ఎలక్ట్రికల్ బస్సులు రోడ్డు ఎక్కనున్నాయి.

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ శనివారం ఉదయం 11గంటలకు నల్లగొండలో ఎలక్ట్రికల్ బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలిరోజు 10 ఎలక్ట్రికల్ డీలక్స్ బస్సులు నడపనున్నారు. ఈ బస్సులను నల్లగొండ-హైదరాబాద్ మధ్య నడిపించనున్నారు. మరో వారం రోజుల్లో 40 ఎలక్ట్రికల్ బస్సులు నడిపించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో మరో 35 ఎలక్ట్రికల్ బస్సులు జిల్లాలో నడపనున్నారు. నల్లగొండ డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల చార్జింగ్ కోసం 18 పాయింట్లు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రికల్ బస్సులను మంత్రులు ప్రారంభించనుండటంతో నార్కట్‌పల్లి డిపోలో ఉన్న 10 బస్సులను నల్లగొండ డిపోకు చేర్చారు. ఇప్పటికే సూర్యాపేట డిపో పరిధిలో 49 బస్సులు నడుస్తున్నారు.

నల్లగొండలో మాత్రం ఆరు నెలలుగా విద్యుత్ శాఖ అధికారులు 33/11కేవీ లైన్‌ను పూర్తి చేయడంలో తాత్సారం చేయడంతో ఎలక్ట్రికల్ బస్సులు నడపడంలో జాప్యం జరిగింది. ఎలక్ట్రికల్ పనులు పూర్తవనుండటంతో ఎట్టకేలకు బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్‌ఎం కె.జానిరెడ్డి మాట్లాడుతూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కృషి చేస్తోందన్నారు. ప్రయాణికులకు సేవే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా సంస్థ ముందుకు సాగుతోందన్నారు.

యాదాద్రికి నల్లగొండ జిల్లా నుంచి..

నల్లగొండ జిల్లా ఆర్టీసీ రీజియన్ పరిధిలో యాదగిరి డిపో మాత్రమే ఉంది. అయితే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో మాత్రమే ఎలక్ట్రికల్ బస్సుల కోసం చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. యాదాద్రి జిల్లా హైదరాబాద్‌కు దగ్గర ప్రాంతమైనందున యాదగిరిగుట్ట డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల కోసం ప్రత్యేకంగా చార్జింగ్ పాయింట్‌ను పెట్టే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదు. అయితే యాదాద్రి జిల్లాకు నల్లగొండ

- మిగతా 8వ పేజీలో...

నవాబ్ జంగ్ బహదూర్
సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు

నల్లగొండ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల రంగానికి విశేషమైన సేవలందించిన గొప్ప ఇంజనీర్ నవాబ్ జంగ్ బహదూర్ చిరస్మరణీయుడని మిషన్ భగీరథ ఎస్‌ఈ వి.నాగేశ్వర్‌రావు అన్నారు. ఇంజనీర్స్‌డేను పురస్కరించుకొని శుక్రవారం పానగల్లులోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో నవాబ్ అలీ నవాబ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవాబ్ జంగ్ బహదూర్ తన దార్శనికతతో భవిష్యత్ సాగు, తాగునీటి అవసరాలకు భారీ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, నిజాంసాగర్, డిండి, కోయల్‌సాగర్, కడెం, పోచంపాడు, లోయర్ మానేరు ప్రాజెక్టులను నిర్మించడమేగాక, ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల, అఫ్జల్‌గంజ్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, ఉస్మానియా ఆస్పత్రులు ఆయన ఆధ్వర్యంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఏటా జూలై 11న తెలంగాణ ఇంజనీర్స్‌డేగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సంపత్‌కుమార్, ఈఈలు బి.యాదయ్య, శాంతకుమారి, టీజీవో సంఘం గౌరవాధ్యక్షుడు ఎండీ.ముజీబుద్దీన్, సిహెచ్.నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా

దేవరకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 15న నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. శ్రీశైలం సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. సమావేశంలో నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, బొమ్మ అచ్చయ్య, జయరాములు, నూనె రామస్వామి, పాండురంగారెడ్డి, వెంకట్రాములు, మోయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 26 నాటికి వైటీపీఎస్‌లో విద్యుదుత్పత్తి



ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో వివరాలను అడిగి తెలుసుకుంటున్న ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్

ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్

మిర్యాలగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్(వైటీపీఎస్)లో 5వ యూనిట్‌ను 2026, జనవరి 26వ తేదీ నాటికి పూర్తిచేసి విద్యుదుత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం దామరచర్ల మండలం వీర్లపాలెంలోని వైటీపీఎస్‌ను రాష్ట్ర జెన్కో సీఎండీ ఎస్.హరీ‌ష్‌తో కలిసి సందర్శించారు. పవర్‌ప్లాంట్ విద్యుదుత్పత్తి యూనిట్‌ను పవర్‌స్టేషన్‌కు బొగ్గు సరఫరాచేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డు తదితర యూనిట్లను పరిశీలించారు. అంతకుముందు మొక్క నాటి నీళ్లు పెట్టారు. అనంతరం వైటీపీ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, బీహెచ్‌ఈఎల్, జెన్కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ యాసంగి పంటకాలంతో పాటు వేసవి ప్రారంభమవుతున్నందున అధికారులు దృష్టి కేంద్రీకరించి 2026 జనవరిలోనే పనులు పూర్తి చేసి విద్యుదుత్పత్తికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. టౌన్‌షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. జెన్‌కో సీఎండీ హరీష్ మాట్లాడుతూ వైటీపీఎస్‌కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ఆర్ అండ్‌బీశాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారి భూసేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. బీహెచ్‌ఈఎల్ డైరెక్టర్ తేజేందర్‌గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, వైటీపీఎస్ కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ సురేష్, బీహెచ్‌ఈఎల్ ఈడీ వినోద్, జాకబ్ సమావేశానికి హాజరయ్యారు.

నిర్వహణ వ్యయం తగ్గించాలి

(ఆంధ్రజ్యోతి, నాగార్జునసాగర్): విద్యుదుత్పత్తి నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునేందుకు ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ సూచించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొదటి టర్బైన్ మరమ్మతు పనులను, మిగిలిన ఏడు టర్బైన్లు పరిశీలించారు. అనంతరం ప్రధాన జలవిద్యుత్ కేంద్రం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుదుత్పత్తి కేంద్రంలో ఎలాంటి నిర్వహణ లోపాలు లేకుండా చూడాలన్నారు. విద్యుదుత్పత్తి కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జెన్కో సీఎండీ డాక్టర్ ఎన్.హరీష్, జెన్కో సీఈ మంగేష్‌కుమార్, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, హైడల్ డైరెక్టర్ బాలరాజు, పాల్గొన్నారు.

• ఎల్లమ్మకు కుంకుమాభిషేకం



కనగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశీపురం శ్రీరేణుకా ఎల్లమ్మకు అర్చకులు శుక్రవారం కుంకుమ అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం విశేషంగా అలంకరించి హారతి నివేదించారు. కాగా, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. భక్తులు అమ్మవారికి చీరసారె, ఒడి బియ్యం బోనం నైవేద్యాలను సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం



మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పిస్తున్న విజయకృష్ణ

ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోర్డినేటర్ ఎ.విజయకృష్ణ

చిట్యాలరూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యమని ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోర్డినేటర్ ఎ.విజయకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం మహిళా సంఘాల సమావేశం జరిగింది. ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో చదవడం, రాయడం నేర్చుకోవాలని వయోజన విద్య గురించి విజయకృష్ణ అవగాహన కల్పించారు. అక్షరాస్యతతో అభివృద్ధి సాధ్యమని, మహిళలు అక్షరాస్యత సాధిస్తే అన్నింటా విజయాన్ని సాధిస్తారని అన్నారు. మహిళలతో పాటు పురుషులు కూడా చదువు నేర్చుకుంటే గౌరవం పెరుగుతుందన్నారు. దూరవిద్య ద్వారా పది, ఇంటర్ పూర్తి చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ సొసైటీ కన్సల్టెంట్ ఎస్‌ఎం.బాషా, డిప్యూటీ డైరెక్టర్ (అడల్ట్ ఎడ్యుకేషన్) మమత, పద్మ, సుజాత, సత్యనారాయణ, అనురాధ, మమత, పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.నాగేశ్వరరావు

నల్లగొండరూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుమంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.అంజి డిమాండ్ చేశారు. నల్లగొండలో శుక్రవారం నిర్వహించిన జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా బొడ్డుపల్లి కళాచారి, ప్రధాన కార్యదర్శిగా కుందారపు రాకేష్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

మునుగోడు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులను కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందని డీఆర్డీవో వై.శేఖర్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలో భాగంగా శుక్రవారం మండలంలోని పలివెల గ్రామంలో కళాజాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వివిధ బ్యాంకులకు ద్వారా తీసుకున్న మొత్తం కూడా వీఎల్‌ఆర్ వడ్డీ లేని రుణం ఇస్తుందన్నారు. అదే విధంగా ఈ రుణం తీసుకుని సభ్యులు కొన్ని నెలలు వాయిదాలు చెల్లించాక మృతిచెందితే బీమా రూ.2లక్షల వరకు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వేముల పుష్ప కళజాత బృందం ఆటాపాట ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం డి.షైనేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు పంతంగి రాధ, సీసీలు యస్.శ్రీనివాస్, పి.అంజయ్య, టి.శంకరయ్య, యస్.మల్లేశ్వరి, కళజాత వేముల పుష్ప, వరికుప్పల పావని, చోల్లేటి సుజాన వీవోఏలు భాగ్యలక్ష్మి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.


సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

దామరచర్ల, జూలై 11(ఆంధ్రజ్యోతి): దేవరకొండలో ఈనెల 15వ తేదీన నిర్వహించే సీపీఐ 23వ జిల్లా మహాసభలను జయప్రదం రూపొందించిన కరపత్రాన్ని మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధనావత్ శాంతి, జమ్ముల కోటయ్య పేరుపొంగు లక్ష్మయ్య, సుద్దబోయిన రాములు, రమేష్, మంగయ్య పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్ కోసం చదవాలి : బీజేపీ

చింతపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి):విద్యార్థులందరూ బంగారు భవిష్యత్ కోసం చదవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీ.కే.మ ల్లేపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 40మంది విద్యార్థులకు సొంత డబ్బులతో పాఠ్యపుస్తకాలు, టై, బెల్ట్, ఐడీ కార్డులు, బూట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.గణేష్, ఉపాధ్యాయులు ఆర్.లక్ష్మి, ఎం.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి దేవిగా సరస్వతి దేవి అమ్మవారు



మిర్యాలగూడ రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని అవంతీపురంలో కొలువై ఉన్న సరస్వతి దేవి అమ్మవారు శుక్రవారం ఆషాడ బహుళ పాడ్యమి సందర్భంగా శాకంబరిదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అందజేసిన కూరగాయాలు, పండ్లు, పూలతో అమ్మవారిని అందంగా అలంకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ త్రిపురనేని శరత్‌బాబు పద్మావతి దంపతులు అమ్మవారికి పూజలు చేశారు.

మారనున్న 'కేఎన్‌ఎం' రూపురేఖలు

» పూర్తి కావస్తున్న నూతన తరగతి గదుల నిర్మాణం » ఆధునిక వసతులతో విద్యాబోధన



కళాశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణం

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చింది. పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ కళాశాలలో ఇటీవల నిర్వహించిన జాతీయ సెమినార్‌తో దేశవ్యాప్త గుర్తింపు పొందింది. అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు, క్రమశిక్షణకు మారుపేరైన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో విద్యాసేవలందిస్తున్న ఈ కళాశాలకు న్యాక్-సీ హోదా దక్కింది.

- (ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగు దశాబ్దాలుగా విద్యాసేవలందిస్తోంది. కళాశాల ఆవిర్భావం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ గుర్తింపు ఉండగా, 2012లో మహాత్మాగాంధీ యూనివర్సిటీకి అనుసంధానమైంది. కళాశాలలో బీఏ, బీఎస్సీ, బీకామ్‌లలో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఏటేటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా నిలుస్తోన్న ఈకళాశాలలో తరగతి గదులనిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

పీఎం ఉషా నిధులతో..

ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు కేంద్రం రూపొందించిన ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్(ఉషా) పథకం రూపొందించింది. ఇందులో భాగంగా కళాశాల పూర్తిస్థాయిలో అభివృద్ధి కానుంది. విశాలవంతమైన తరగతి గదులు, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ రూమ్, యోగాహాల్, టాయ్‌లెట్స్ నిర్మాణ పనులు పూర్తి కానుండగా గుంటూరు హైవే నుంచి కళాశాలకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు.

అదనపు ఆకర్షణగా..

ఎస్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ కళాశాలకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. గతేడాది దేశ రాజధానిలో నిర్వహించిన పంద్రాగష్టు వేడుకల్లో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనగా, నాటి ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య కంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించారు. ఇక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సెంటర్‌గా దూర విద్యా సేవలనందిస్తున్న కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పీజీ సెట్‌లలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తుండగా, పలువురు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ కళాశాలకు గుర్తింపు తెస్తున్నారు.

కళాశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు కళాశాల అందిస్తున్న విద్యాసేవలను సద్వినియోగం చేసుకోవాలి. బీఏ, బీకామ్, బీఎస్సీ కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) ద్వారా వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలి. కళాశాలలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సేవలు అందుబాటులో ఉన్నాయి.

-మల్లిరెడ్డి భీమార్జున్‌రెడ్డి,కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

మెనూ ప్రకారం భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్

దామరచర్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఆహార పదార్థాల స్టాక్‌ను, ఆహారనాణ్యతను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు విజృంభించకుండా పాఠశాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాలికల మూత్రశాలలు, స్నానపు గదులు ప్రతిరోజు శుభ్రం చేయించాలని, బాలికల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. సిలబస్‌ను పూర్తి చేసి బాలికల విద్యాభ్యసన స్థాయిని పెంచాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఎంఈవో బాలాజీనాయక్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ అరుణ, ప్రత్యేకాధికారి కవిత తదితరులు ఉన్నారు.

కిరాణా అసోసియేషన్ నిడమనూరు అధ్యక్షుడిగా శ్రీనివాస్



కిరాణం అండ్ బేకరి అసోసియేషన్ నూతన కార్యవర్గం

నిడమనూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కిరాణ అండ్ బేకరీ అసోసియేషన్ నిడమనూరు పట్టణాధ్యక్షుడిగా చీదళ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా చీదళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కామిశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగా కమ్మాల శ్రీను, సంయుక్త కార్యదర్శిగా చిత్తనూరు కిరణ్‌కుమార్, కోశాధికారిగా కొట్ర వెంకన్న, గౌరవాధ్యక్షుడిగా మిట్టపల్లి రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సమాచారం

సోమేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్ల నిధులు

హాలియా, జూలై11(ఆంధ్రజ్యోతి): పేరూరు స్వయం భూ సోమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1.25 కోట్లు మంజూరైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు చెప్పారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, బొంపాల లింగయ్య, చెరుపల్లి ముత్యాలు, మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి, గోలి జగన్ అర్చకులు రాకేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండిని కలిసిన సాధినేని



బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సాధినేని శ్రీనివాసరావు

మిర్యాలగూడ టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ జన్మదినం శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఆయనవెంట పార్టీ నాయకులున్నారు.

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి



హాలియాలో రైతులకు కంది విత్తన కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్, అధికారులు

హాలియా,జూలై11(ఆంధ్రజ్యోతి):వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల రైతులకు జాతీయ ఆహార భద్రత, పోషణ నిర్వహణ పథకం ద్వారా రైతులకు కంది రకం విత్తన కిట్లను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. అనంతరం జూనియర్ కళాశాలకు సొంత నిధులతో ఏర్పాటు చేయించిన 150 బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఎన్నమల్ల సత్యం, కొండా శ్రీనివాస్‌రెడ్డి, కలసాని చంద్రశేఖర్, బుచ్చిరెడ్డి, ఏడీఏ సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, జిల్లా విద్యాధికారి దస్రునాయక్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు ప్రారంభం

తిరుమలగిరి(సాగర్) :మండలంలోని అల్వాల ప్రాథమికొన్నత ప్రభుత్వ పాఠశాలలో పల్‌రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో ఏఐతో విద్యార్థులకు బోధించడానికి ఉపకరించే కంప్యూటర్లను ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే ఫౌండేషన్ సహకారంతో 100 విద్యార్థులకు బ్యాగ్‌లను అందించారు. శ్రీ వజ్రాతేజ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి అందించిన టీవీని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, ఎంఈవో కె.శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెంకేష్ పాపిరెడ్డి, గ్రామ పెద్దలు నాంపల్లి సైదులు, ఫౌండేషన్ డైరెక్టర్ పి.నరసింహారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీ భవనం ప్రారంభం

పెద్దవూర: మండల కేంద్రంలో రూ.1.54కోట్లతో నిర్మించి కేజీబీవీ భవనాన్ని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించామని జూలై నుంచి తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ శ్రీనివాసులు, నాయకులు అబ్బిడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్‌దే

● పలు మండలాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం ● పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. త్వరలో ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జాన్‌యాదవ్, పున్న వెంకటేష్, యూనుస్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, గోవిందు, శిరందాసు కృష్ణయ్య, రమావత్ తుల్సానాయక్, ధరమ్‌సింగ్, గోపాల్ సింగ్ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : బీసీ రిజర్వేషన్లు అమలుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కొండమల్లేపల్లిచౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమునామాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఉట్కూరు వేమన్‌రెడ్డి, కైసర్‌ఖాన్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాసర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● డిండి : బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి, బాదమోనిశ్రీనివాస్‌గౌడ్, మేకల కాశయ్య, నూకం వెంకటేష్, ఎం.ఎ.కలీల్ ఉన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : స్థానిక అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటా సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

భగవంతరావుకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాళి



భగవంతరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి , బాలునాయక్

డిండి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతరావు ఇటీవల మృతి చెందారు. శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ భగవంతరావు స్వగృహంలో భగవత్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. వారి వెంట దొంతినేని వెంకటేశ్వరరావు, ఆలంపల్లి నర్సింహ, జాన్‌యాదవ్, దొంతినేని యాదగిరిరావు, దామోదర్‌రావు, గడ్డమీదిసాయి ఉన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

చింతపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి):విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. మండలంలోని వెంకటంపేట(తీదేడు) జడ్పీహెచ్‌ఎస్‌లో వాటర్‌ప్లాంట్, సీసీ కెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్‌కో కంపెనీ గ్రామంలో దొంగతనాల నిర్మూలనకు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. స్థానిక ఎన్నికల్లో కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఎంపీడీవో సుజాత, మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలా సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, వెంకటయ్యగౌడ్, జి.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి :మండలంలోని వర్ధ్య తండాగ్రామపంచాయతీ పరిధిలోని మంజ్యాతండాకు చెందిన నేనావత్ గోవిందునాయక్ గురువారం మృతి చెందారు. ఎమ్మెల్యే బాలునాయక్ శుక్రవారం గోవిందు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెబోయిన శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లు తూచా తప్పకుండా అమలు పరచాలని టీడీపీ మండల అధ్యక్షుడు చిలకల వెంకన్న, పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం హర్షణీయమన్నారు. అయితే ఎన్నికల హామీల మాదిరిగా కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఆర్డినెన్స్ ఆమోదింపజేసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీఆర్, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ లబ్ధి చేకూర్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలకు రాజకీయాలను దగ్గర చేర్చిన పార్టీ టీడీపీనే అన్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం హర్షణీయమని టీడీపీ ఓబీసీ విభాగ రాష్ట్ర నాయకులు పోగుల సైదులుగౌడ్ అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు చావల వెంకటేశ్వర్లు, ఏచూరి అనంతరాములు, నసీరుద్దీన్‌బాబా, గర్దాసు ప్రభాకర్, పోట్ల శంకర్‌రావు, రావిరాల నాగేందర్, దాసోజు కాంతాచారి, లింగానాయక్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే ఇవ్వాలి



ఎంపీడీవో తిరుమలస్వామికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాడ్గులపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని బీఆర్ఎస్ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఇందిరమ్మ ఇళ్లను అధికార పార్టీకి ఇవ్వడం ద్వారా పేద ప్రజలు నష్టపోతున్నారని, పార్టీలకు సంబంధం లేకుండా నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లిస్ట్‌ను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ అధికార పార్టీకి చెందిన వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం ఎంపీడీవో తిరుమలస్వామికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోకల రాజు, పగిళ్ల సైదులు, చింతరెడ్డి యాదగిరిరెడ్డి, తవిటి సైదులు, సంద్రాల నాగరాజు, గంగాధర్, శ్రీను. వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్ సేవలు చిరస్మరణీయం



మాల్ పి.టి.నగర్‌లో అన్నదానం చేస్తున్న జగన్ కుటుంబ సభ్యులు

చింతపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యాపారవేత్త పూరె జగన్ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్ అన్నారు. జగన్ 5వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అందరితో కలిసి మెలిసి ఉండేరన్నారు. ఎవరికి కష్టం వచ్చిన వారిని గుర్తించి తనవంతుగా ఆర్థికసాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకునే వారన్నారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, పూరె శ్రీదేవి లక్ష్మణ్, సులోచన శ్రీనివాస్, బండారు సీతరాములు, పొలిశెట్టి సత్యనారాయణ, గోవింద్‌రాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

● నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



టైలు, బెల్టులు, ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు

నిడమనూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు చేయూత నివ్వడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని ముప్పారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ ఆలంపల్లి మైసయ్య ఆర్థిక సహకారంతో శుక్రవారం టైలు, బెల్టులు, ఐడీ కార్డులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులనుఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. విద్యార్థులకు చేయూతనిచ్చిన దాత మైసయ్యను అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాములు, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగు విజయ్, కంచి పాపయ్య, మల్లప్ప, ఆలంపల్లి ప్రసాద్, లక్ష్మీనారాయణ, దోసకాయల వెంకన్న, యాదగిరి, పరమేశ, స్వరాజ్యం, కాంతయ్య, లింగయ్య, శంకర్, గిరి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ బస్సులు రైట్.. రైట్



(5వ పేజీ తరువాయి)

జిల్లా నుంచి ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఎలక్ట్రికల్ బస్సులను దూర ప్రాంతాలతో పాటు ఇంటీరియల్ ప్రాంతాలకు నడిపించకూడదని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చార్జింగ్‌పై ఆధారపడిన ఎలక్ట్రికల్ బస్సులను దూర ప్రాంతాలకు పంపిస్తే అక్కడ చార్జింగ్ చేసే అవకాశం ఉండనందున ప్రధాన పట్టణాలకు మాత్రమే ఎలక్ట్రికల్ బస్సులను పరిమితం చేయనున్నారు. ఒకసారి చార్జింగ్ చేస్తే సుమారు 300కి.మీల వరకు ప్రయాణించే వీలు ఉంటుంది.

ఆర్టీసీ అధికారులు 270కి.మీల వరకు ఒకసారి చార్జింగ్ చేస్తే నడిపించే అవకాశం ఉందని భావిస్తూ అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు ఎలక్ట్రికల్ బస్సులు వెళ్లినప్పుడు ట్రాఫిక్‌లో చార్జింగ్ ఎక్కువ వినియోగమయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు.